




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


**చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి.**

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్










ఆదివారం 12 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 236 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పనిచేసే ప్రభుత్వాన్నే ప్రజలు

# ఆశీర్వదిస్తారు



**హైదరాబాద్, నవంబర్ 11 (అక్షరం న్యూస్):**
ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్నే ఆశీర్వదిస్తారని మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో పార్ట్‌నర్స్ ఇన్ ప్రోగ్రెస్ ప్రోగ్రామ్‌లో మంత్రి పాల్గొన్నారు. జేఆర్‌సీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వం గణనీయంగా అభివృద్ధి చేసిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో మంచి పురోగతి సాధించామని చెప్పారు. తాము చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తోందన్నారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ మహానగరానికి చారిత్రకంగా గొప్ప పేరుందని అన్నారు. పాత హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందినదని నటుడు రజినీకాంత్ పొగిడిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అభివృద్ధిలో హైదరాబాద్ న్యూయార్క్‌తో పోటీ పడుతోందని అన్నారు.
గత పదేళ్లలో నగరంలో 36 ఫ్లైఓవర్లు నిర్మించామని, 39 చెరువులను నవీకరించామని మంత్రి చెప్పారు. మిషన్ భగీరథ కార్యక్రమంతో హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేకుండా చేశామని తెలిపారు. అదేవిధంగా దేశంలో నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్, తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని గుర్తుచేశారు.

# తెలంగాణ రాష్ట్రం అక్కర్లేదు!

- -సమైక్య రాష్ట్రమే బాగుండేది: రేవంత్
- -వలస పాలకులు నీళ్లు ఇచ్చిండ్రు.. నిధులు ఇచ్చిండ్రు.. ఉద్యోగాలిచ్చిండ్రు
- -అది ఉద్యమ నినాదం కాదు.. బీఆర్ఎస్ పార్టీ నినాదం.. టీపీసీసీ చీఫ్ రేవంత్ వాచాలత
- -అమరవీరుల త్యాగాలు అవహేళన
- -తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన మూడున్నర కోట్ల ప్రజలకు అవమానం
- -ఇది ప్రత్యేక తెలంగాణకు చీకటిరోజు..
- -వలసపాలకుల గొంతుకగా రేవంత్
- -మొన్న ఏర్పాటు టెక్నికల్‌గా తప్పని నేడు రాష్ట్రమే వద్దంటున్న కాంగ్రెస్ నేత

**హైదరాబాద్, నవంబర్ 11 (అక్షరం న్యూస్):**
ఇవాళ దీపావళి.. ప్రపంచం చీకటి నుంచి వెలుగులోకి వచ్చిన రోజు ఇది. ప్రజలను అష్టకష్టాల పాలుచేసిన నరకుడి నుంచి విముక్తి కలిగిన రోజు. యాదృచ్ఛికమో మరొకటో తెల్వదుగాని సరిగ్గా నరక చతుర్దశి రోజే చీకటి మాటొకటి వినబడింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఉద్యమ నినాదం.. అసలు జననినాదమే కాదని, అదొక రాజకీయ స్లోగన్ అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతికంగా తెలంగాణ ఇవ్వాల్సిన అవసరమే లేకుండె అని నిన్నటిదాకా మాట్లాడిన రేవంత్ నేడు మరొక అడుగు ముందుకేసి అసలురంగు బయటపెట్టుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలన్నింటినీ సమైక్యపాలకులు సవ్యంగానే ఇచ్చారని, వాటికోసమే అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే అక్కర్లేదని ఆయన వ్యాఖ్యానించారు. 24 గంటల కరెంటు అక్కర్లేదు..



## కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక

# పెత్తనం

**ఇప్పటికే వారికి ఊడిగం చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్**
**ఎదురించి హక్కులపై కొట్లాడే ధైర్యం ఉన్నదా?**
**కృష్ణాజలాలు, ఐటీ వివాదాలు తలెత్తే ప్రమాదం**
**టికెట్లు కావాలంటే ఢిల్లీ.. డబ్బుల కోసం కర్ణాటక**
**యువ ఓటర్లు వాస్తవాలు గ్రహించాలి :హరీష్‌రావు**




# తెలంగాణ ఓటర్లు 3.26 కోట్లు

**పురుషులు 1.62.. మహిళలు 1.63 కోట్లు -రాష్ట్రంలో పెరిగిన మహిళా ఓటర్లు**






**హైదరాబాద్, నవంబర్ 11 (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను ప్రకటించింది. రాష్ట్ర చరిత్రలోనే ఈసారి అత్యధికమంది తమ ఓటు హక్కును వినియోగించుకోనుండగా, వీరిలో అత్యధికులు మహిళలే ఉండటం విశేషం. ఈసీ జాబితా ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం ఓటర్ల సంఖ్య 3.26 కోట్లు. వీరిలో పురుష సంఖ్య 1,62,98,418 కాగా, మహిళలు 1,63,01,705 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 2,676 మంది, సర్వీసు ఓటర్లు 15,406, ఓవర్సీస్ ఓటర్లు 2,944 మంది ఉన్నారు. 18-19 ఏండ్ల వయసున్న 9,99,667 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. మృతి చెందిన, నకిలీ, చిరునామాలో లేని 9.48 లక్షల ఓట్లను ఈ ఏడాది తొలగించారు. 8.94 లక్షలమంది ఓటర్లు తమ వివరాలు, అడ్రస్‌లను సవరించుకున్నారు. తాజా ఓటరు జాబితా ప్రకారం రాష్ట్రంలో మహిళలు, పురుషుల నిష్పత్తి తొలిసారిగా పెరిగింది. ప్రతి వెయ్యిమంది పురుష ఓటర్లకు 1000.2 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 80 ఏండ్లు పైబడినవారు 4,40,371 మంది, దివ్యాంగ ఓటర్లు 5,06,921 మంది ఉన్నారు.

## ఎమ్మెల్యే గువ్వలపై

# రాళ్లదాడి

**కాంగ్రెస్ అభ్యర్థి గూండాయిజం..**
**అచ్చంపేటలో అర్ధరాత్రి ఉద్రిక్తత**

2లో..



## ప్రముఖ నటుడు చంద్రమోహన్

# కన్నుమూత



## కరెంట్ కావాలా?

# కాంగ్రెస్ కావాలా?

- -కాంగ్రెస్ అంటే కరెంటు కోతలు
- -బీఆర్ఎస్ అంటే పంటల కోతలు
- -రైతును రాజు చేసిందే సీఎం కేసీఆర్
- -కాంగ్రెస్ డిక్లరేషన్లు చిత్తు కాగితాలు
- -రైతులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి
- -బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 11 (అక్షరం న్యూస్):**
కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? ఆలోచించాలని ప్రజలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కోరారు. కరెంట్ విషయంలో రైతులను సమిధలు చేయటమే కాంగ్రెస్ విధానమని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అంటే పంట కోతలు, కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు అని పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో

మిగతా 2లో..



# అడుగు దూరంలో ఆర్టీసీ 'విలీనం'

- -చట్టం అమలుకు ఎన్నికల కోడ్ అడ్డు
- -ఈసీ అనుమతి కోరిన రవాణాశాఖ
- -ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే 'అపాయింటెడ్ డేట్ ' ఖరారు
- -గెజిట్ వెలువడిన నాటినుంచే ప్రభుత్వ ఉద్యోగులుగా సిబ్బంది
- -ఎన్నికల కమిషన్ సానుకూలంగా స్పందించాలి: టీఆర్ఎంయూ

**హైదరాబాద్, నవంబర్ 11 (అక్షరం న్యూస్):**
ఆర్టీసీ ఉద్యోగుల జీవితాలకు ఓ భరోసా అందించాలనే ఉద్దేశంతో వారిని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం చివరి అంకానికి చేరింది. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ అసెంబ్లీ చేసిన చట్టాన్ని తక్షణమే అమలుచేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రవాణాశాఖ



# తెలంగాణ రాష్ట్రం అక్కర్లేదు!

రైతుబంధు అక్కర్లేదు.. ధరణి అక్కర్లేదు.. ఆ కాంగ్రెస్ మాటలకు పరాకాష్ఠలాంటి కొనసాగింపు 'తెలంగాణ రాష్ట్రం అక్కర్లేదు'. మనిషి తెలంగాణవాడే కావచ్చు, కానీ మాటమాత్రం మనదికాదు. పలికిస్తున్నది వేరేదో ఉన్నది. 60 ఏండ్ల చీకటిని పోగొట్టుకున్నామని సంబురపడేలోపే మరో అంధకారం కమ్ముకుంటానంటున్నది.
దీపావళితో ఆ చీకటిని అంతం చేయడానికి మనం సిద్ధంగా ఉన్నామా? నవంబర్ 30న తెలంగాణకు అసలైన దీపావళిని అందిద్దామా?
తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇది చీకటి రోజు.. వేలమంది ఆత్మబలిదానాలను దారుణంగా అవమానించిన రోజు.. అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్న దుర్దినం. మూడు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆశ, శ్వాస, ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా గాయపర్చిన రోజు.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్ని హద్దులు దాటేశారు. ఉద్యమ సమయంలో సమైక్యవాదుల సంకలో జొర్రి తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ఆయన.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 ఏండ్ల తర్వాత కూడా తన బుద్ధి మారలేదని నిరూపించుకొన్నారు. ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విధానాన్ని ప్రశ్నిస్తే.. రేవంత్ ఏకంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరమే లేకుండెనని ప్రకటించారు. మొన్నటికి మొన్న టెక్నికల్‌గా తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రకటించిన ఆయన.. శుక్రవారం తన ముసుగును మొత్తం తీసేశారు. ఓ టీవీ చానల్‌లో మాట్లాడిన రేవంత్ గొంతులో నుంచి సమైక్యవాదుల భాష స్పష్టంగా బయటకు వచ్చింది.
భగభగ మండిన ఉద్యమానికి చెద అంటించే ప్రయత్నం తెలంగాణ ఉద్యమ ట్యాగ్‌లైన్ ఏంటని రాష్ట్రంలో ఎవరిని అడిగినా టక్కున చెప్పేస్తారు 'నీళ్లు, నిధులు, నియామకాలు' అని. కానీ, రేవంత్‌రెడ్డి మాత్రం అవి అసలు విషయమే కాదని తేల్చేశారు. సమైక్య పాలకులు ఏనాడో తెలంగాణకు నీళ్లు, నిధులు ఇచ్చారు, నియామకాలు జరిపారని సెలవిచ్చారు. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనేది కేవలం టీఆర్ఎస్ (బీఆర్ఎస్) రాజకీయ ఎజెండా మాత్రమేనని భాష్యం చెప్పారు. తెలంగాణ ప్రజలు ఎన్నడూ నీళ్ల గురించి కానీ, నిధుల గురించి కానీ, నియామకాల గురించి కానీ ఆలోచించనేలేదని చెప్పుకొచ్చారు. సమైక్యవాదుల పాలన అద్భుతమని, తెలంగాణకు వారు అన్నీ ఇచ్చారనేలా మాట్లాడారు. ఈ మాటలు తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన సమైక్యవాదులు కూడా ఇప్పటివరకు ఎవరూ అనలేదు. కలిసి ఉందాం అన్నారేగాని.. తెలంగాణకు గొప్పగా సేవలు చేశామని చెప్పలేదు. మొదటిసారి రేవంత్‌రెడ్డి తెలంగాణలో సమైక్య పాలన అద్భుతంగా సాగిందని చెప్పారు. తెలంగాణ కోసం అనేక భారీ ప్రాజెక్టులు కట్టారని, హైదరాబాద్ అభివృద్ధికి లెక్కలేనన్ని నిధులు ఇచ్చారని, ఖాళీలు కనిపించకుండా ఉద్యోగాలు భర్తీచేశారని సెలవిచ్చారు.

మరి ఉద్యమం ఎందుకొచ్చినట్టు?
మరి తెలంగాణ ఉద్యమం ఎందుకు వచ్చిందో రేవంత్‌రెడ్డి ఇప్పుడు తెలంగాణ ప్రజలకు చెప్పి తీరాలి. వందల మంది తెలంగాణ యువకులు ఎందుకు ఆత్మబలిదానాలు చేశారో చెప్పి తీరాలి. 1956 నుంచే తెలంగాణలో ఏదో ఒకచోట తెలంగాణ ఉద్యమం ఎగసి పడని సందర్భం లేదు. మరి సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు పుష్కలమైన నీళ్లు అందితే, కావాల్సినన్ని నిధులు లభిస్తే, తెలంగాణ ప్రాంత ఉద్యోగాలు ఇక్కడివారితోనే భర్తీ అయితే.. 50 ఏండ్లపాటు ఉద్యమం అలుపెరుగకుండా ఎందుకు సాగిందో రేవంత్ చెప్పి తీరాలి. సమైక్య పాలకులు తెలంగాణలో పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టి పుష్కలంగా నీళ్లు ఇస్తే.. పాలమూరు నుంచి లక్షలమంది గోడుగోడున ఏడుస్తూ బతడానికి బొంబాయి ఎందుకు పోయేవారో రేవంత్ చెప్పి తీరాలి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ మొత్తాన్ని కరువు ప్రాంతంగా కేంద్రం ఎందుకు ప్రకటించిందో చెప్పి తీరాలి. సమైక్య రాష్ట్ర సచివాలయంలో 90 శాతం ఉద్యోగులు ఆంధ్రావారే ఎందుకు ఉండేవారో చెప్పి తీరాలి. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన ప్రతిసారీ కేంద్ర ప్రభుత్వాలు కమిటీల మీద కమిటీలు వేసి లెక్కలు తేల్చేవి. ఆ కమిటీలన్నీ వేసింది నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలే. మరి తెలంగాణకు సమైక్య పాలకులు అన్నీ ఇస్తే.. ఆ కమిటీలు వేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో రేవంత్ చెప్పి తీరాలి. మిగులు రాష్ట్రమైన హైదరాబాద్‌ను ఆంధ్రతో కలిపినప్పుడు.. లోటు రాష్ట్రమైన ఆంధ్ర పాలకులు సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు నిధులు 'బాగానే' ఇచ్చారని చెప్తున్న రేవంత్‌రెడ్డి.. ఆ నిధులు ఎక్కడి నుంచి తెచ్చారో చెప్పి తీరాలి అని తెలంగాణవాదులు ప్రశ్నిస్తున్నారు.

ఆ ప్రాజెక్టులు ఎవరికోసం కట్టారు?
నాగార్జునసాగర్, శ్రీశైలం, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు సమైక్యపాలకులే నిర్మించారని రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మరి వాటివల్ల లాభపడింది ఎవరు? నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని కుట్రతో మార్చి నిర్మించి అత్యధిక భాగం నీళ్లు సమైక్య పాలకుల ప్రాంతానికి తరలించుకుపోయారు. అక్రమంగా నీళ్లు తరలించుకుపోయేందుకే శ్రీశైలం ప్రాజెక్టును వాడుకున్నారు తప్ప.. ఏనాడూ అక్కడ సరిగా కరెంటు ఉత్పత్తి చేసి తెలంగాణకు ఇవ్వలేదు. కోయిల్‌సాగర్, నెట్టెంపాడు పరిస్థితీ అంతే.. తెలంగాణలో ఏ ప్రాజెక్టు మొదలుపెట్టినా పూర్తిచేసిన పాపాన పోలేదు. వాళ్లు వదిలేసి వెళ్లిన ప్రాజెక్టులన్నీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వమే పూర్తిచేసింది. రేవంత్‌రెడ్డికి మాత్రం సమైక్యవాదుల పాలనే అద్భుతంగా కనిపిస్తున్నది.

అది 60 ఏండ్ల ట్యాగ్‌లైన్
ప్రపంచం దృష్టిని ఆకర్షించిన ప్రతి ఉద్యమానికి ఒక ట్యాగ్‌లైన్ ఉన్నది. అది ఆ ఉద్యమపు అంతిమ లక్ష్యమై ఉంటుంది. దాని సాధనకోసమే అలుపెరగని పోరాటాలు జరుగుతూ ఉంటాయి. తెలంగాణ ఉద్యమానికీ ట్యాగ్‌లైన్ ఉన్నది. అదే 'నీళ్లు, నిధులు, నియామకాలు'. ఇది ఒక రాజకీయ పార్టీ సృష్టించిన నినాదం కాదు. తెలంగాణ ఉద్యమంలో నుంచి అగ్నిపర్వతం బద్ధలైనంత భీకరంగా ఉద్యమకారుల నోటి వెంట వచ్చిన పొలికేక. ఏనాడైతే సీమాంధ్రతో హైదరాబాద్ రాష్ట్రాన్ని కలిపారో.. ఆనాడే ఈ నినాదం పుట్టుకొచ్చింది. కేసీఆర్ టీఆర్ఎస్‌ను ప్రారంభించకముందునుంచే ఈ నినాదం తెలంగాణ నలుమూలల ప్రతిధ్వనించింది. ప్రొఫెసర్ జయశంకర్ కాలికి బలపం కట్టుకొని తెలంగాణ మూల మూలనా తిరుగుతూ ప్రజలకు ఉద్బోధించింది. ఈ నినాదాన్నే టీఆర్ఎస్, కేసీఆర్ మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు స్వయంగా ఆయన పుట్టుకపై కూడా అనుమానాలు కలిగేలా ఉన్నాయని ఉద్యమకారులు అంటున్నారు. ఉద్యమంపై కనీసం జ్ఞానం కూడా లేదంటే.. ఆయన పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని విమర్శిస్తున్నారు.

మోదీని మించిన ద్వేషం
ప్రధాని మోదీ కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి పలుమార్లు అవమానించేలా మాట్లాడారు. కానీ, ఆయన రాష్ట్ర ఏర్పాటు విధానం సరిగ్గా సాగలేదనే చెప్పారు. రేవంత్ మాత్రం అసలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేయాల్సిన అవసరమే లేదని తేల్చి చెప్పారు. ఇది తెలంగాణ సమాజానికి శరాఘాతమే. కనీసం తాను తెలంగాణ వాసిగా ఆలోచించినా ఇలాంటి వ్యాఖ్యలు చేసేవాడు కాదేమోని ఉద్యమకారులు అంటున్నారు. తన జీవితం, ఆలోచనలన్నీ సమైక్యవాదుల భిక్ష అనేలాగా వ్యాఖ్యానించడం ఆయన బానిస బతుక్కు ఉదాహరణ అని మండిపడుతున్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ టీడీపీ పోటీ చేయకపోవడం, వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల పోటీ చేయకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దత్తుగా నిలవడం వెనుక వలసపాలకుల ఆలోచనలను అమలు చేస్తున్నట్టుగా తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు. తాజాగా రేవంత్ వ్యాఖ్యలు సమైక్యవాదుల ప్రణాళికను బహిర్గతం చేశాయి. అందరూ అనుమానిస్తున్నట్టుగానే తాను కాంగ్రెస్‌లో చేరడం.. పీసీసీ అధ్యక్షుడు కావడం.. అభ్యర్థుల ఎంపికలో అదేస్థాయిలో వ్యవహరించడం.. చివరకు ఉద్యమ ట్యాగ్‌లైన్ ఉనికినే ప్రశ్నించటం.. వీటన్నింటినీ కలిపి చూస్తే.. సమైక్యవాదులతో కలిసి రేవంత్ మాస్టర్ ప్లానే వేసినట్టు అర్థమవుతుందని తెలంగాణవాదులు పేర్కొంటున్నారు. తన గురువు చంద్రబాబు ఆలోచనలను తెలంగాణలో ఆచరణలో పెట్టడానికే పీసీసీ పదవి దక్కించుకొని స్వరాష్ట్ర వ్యతిరేక కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.

ఆ 'చేతి'లోకి వెళితే తెలంగాణ ఉంటుందా?
ఇంతటి విషం కక్కుతున్న రేవంత్‌రెడ్డి చేతిలోకి వెళితే తెలంగాణ అస్థిత్వం ఉంటుందా? అనే అనుమానాలు బలపడుతున్నాయి. వలస పాలకులతో అంటకాగుతున్న రేవంత్‌చేతిలో తెలంగాణను పెడితే.. తిరిగి వలస పాలకుల ఆధిపత్యంలోకి వెళ్లడమేనని ఆందోళన వ్యక్తమవుతున్నది. తలెత్తుకుని బతుకుతున్న తెలంగాణ ప్రజలు మరోసారి బానిసలుగా బతకాల్సిన అగత్యం ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయినా ఇప్పటికీ రెండు రాష్ట్రాల మధ్య నీళ్ల విషయంలో పంచాయతీలు పూర్తిగా పరిష్కారం కాలేదు. కృష్ణా నీటిలో మనవాటా మనకు దక్కలేదు. ఈ పరిస్థితుల్లో రేవంత్ చేతిలోకి తెలంగాణ వెళ్తే.. ఆయన గురువులైన సమైక్యవాదులు ఏది అడిగితే అది రాసిస్తాడని తెలంగాణవాదులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడితే మళ్లీ కరువులు, కష్టాలు తప్పవని అంటున్నారు.

తెలంగాణ ద్రోహి రేవంత్
రేవంత్ ఇలా మాట్లాడటం దుర్మార్గం. సమైక్యవాదుల అడుగులకు మడుగులొత్తిన ఉద్యమ ద్రోహి. తెలంగాణ ప్రజలన్నా..ప్రజల ఆకాంక్షలన్నా ఆయనకు గిట్టదు. స్వరాష్ట్రం కోసం సబ్బండవర్గాలు తండ్లాడినయ్. తెలంగాణ పోరాటాన్ని, తెలంగాణ అస్తిత్వాన్ని రేవంత్ దారుణంగా దెబ్బతీశాడు. తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారులను అవమానించాడు. ప్రజ లు ఇలాంటి కుట్రలను చేదించాలి. రేవంత్‌రెడ్డి వంటి కుట్రదారులను ఓడించాలి.
%--% జీ దేవీప్రసాద్, టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు

బూట్లు నాకినోడికేం తెలుస్తుంది?
తెలంగాణ ఉద్యమ ట్యాగ్‌లైనే నీళ్లు, నిధు లు, నియామకాలు. ఇ ది తెలియకుండా సమై క్య పాలకుల బూట్లు నాకినోళ్లకు తెలంగాణ నినాదాలేం తెలుస్తాయి? 610 జీవో సాధన ఉద్యోగాల కోసం కాదా? పదోన్నతులు రాక, ఆంధ్రా ఉద్యోగులకే పట్టం కడితేనే 48:52 నిష్పత్తి ఫెయిర్ షేర్ కోసం పోరాడింది నిజం కాదా? 2011 తర్వాత జరిగిన ఉద్యమమే ఫ్రీ జోన్‌కు వ్యతిరేక పోరాటం. ఇదే తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంగా ఎగిసిపడి స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసింది. ఉద్యమకారులంతా రేవంత్‌రెడ్డిని తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.
-మామిళ్ల రాజేందర్, టీఎన్జీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు.

ఇప్పటికీ రేవంత్ సమైక్యవాదే
రేవంత్‌రెడ్డి విచక్షణ కోల్పోయాడు. రేవంత్ ఏనాడూ ఉద్యమంలో పాల్గొనలేదు. కాబట్టే ఉద్యమం ఎందుకు జరిగిందని ఎట్లా తెలుస్తుంది? ఉద్యమకాలంలో రేవంత్‌రెడ్డి సమైక్యవాదిగానే ఉన్నాడు. ఇప్పటికీ సమైక్యవాదిగానే మాట్లాడుతున్నడు. నీళ్లు అప్పుడే ఇచ్చి ఉంటే మరి అనాడు తెలంగాణ ఎందుకు పచ్చగలే దు?ఈ పంటలు ఎందుకు పండలేదు? నిధులు ఇచ్చి ఉంటే ప్రాజెక్టులు ఎందుకు కట్టలేదు? రేవంత్ వ్యాఖ్యలు సిగ్గుచేటు.
-మల్లేపల్లి లక్ష్మయ్య, బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేకాధికారి

కేసీఆర్ చెప్పే నీళ్లు, నిధులు, నియామకాలు అనేది ఒక బీఆర్ఎస్ పొలిటికల్ పార్టీ ఎజెండా. ప్రజలెప్పుడూ నీళ్లు, నిధులు, నియామకాల గురించి ఆలోచన చేయలె. సీమాంధ్ర పాలకులు నీళ్లియ్యలేదా? నాగార్జునసాగర్, కోయిల్‌సాగర్, శ్రీశైలం, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి.. ఈ రోజున్న ప్రాణహిత చేవెళ్ల, అర్ధంతరంగా ఆగిపోయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలుగూడా అప్పుడే మొదలైనయ్ గదా? హైదరాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించిన్రు గదా? కాస్త ఎనుకో ముందో ఎప్పటికప్పుడు నియామకాలు జరుగుతూనే వచ్చినయ్. వాటికోసమైతే తెలంగాణ అవసరం లేదు.
-టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



## కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక

# పెత్తనం

**హైదరాబాద్, నవంబర్ 11 (అక్షరం న్యూస్):**
పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణపై కర్ణాటక పెత్తనం చెలాయిస్తుందని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కర్ణాటక నేతలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే టికెట్లు కావాలంటే ఢిల్లీ, డబ్బులు కావాలంటే కర్ణాటక అన్నట్టుగా రాష్ట్ర కాంగ్రెస్ నేతల పరిస్థితి తయారైందని ఎద్దేవా చేశారు. ఇది రాష్ట్రానికి ప్రమాదకరమని చెప్పారు. శనివారం ఆయన హైదరాబాద్ బాచుపల్లిలోని కేఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆపిల్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలో 5 గంటల కరెంటు ఇవ్వలేని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. కర్ణాటకలో నీళ్లు, కరెంటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, తమ రాష్ట్రాన్ని చక్కదిద్దుకోలేని నేతలు తెలంగాణకు వచ్చి నీతులు చెప్తున్నారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కర్ణాటక, ఢిల్లీ రిమోట్ కంట్రోల్ మీద ఆధారపడి పనిచేస్తున్నారని, సొంతంగా ప్రచారం చేసుకునే సత్తా కూడా లేదని దుయ్యబట్టారు. 'కృష్ణాజలాలు, ఐటీ వివాదాలు తలెత్తితే మన హక్కులను రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కాపాడుతారా? కర్ణాటకను ధిక్కరించే దమ్ము, ధైర్యం ఉన్నదా? కాళ్లు మొక్కేవాళ్లు, అడుగులకు మడుగులు ఒత్తేవాళ్లు తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతారా?' అని ప్రశ్నించారు. తెలంగాణ రక్షణ ఒక్క కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రం, నీతి ఆయోగ్ ప్రశంసలు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరును కేంద్రం, నీతి ఆయోగ్ పలుమార్లు ప్రశంసించాయని హరీశ్‌రావు గుర్తుచేశారు. 'దేశంలో 24 గంటల నిరంతర కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఒకప్పుడు కైకిలి దొరకడంలేదు అనేవాళ్లు. కానిప్పుడు కైకిలోళ్లు దొరకని పరిస్థితి నెలకొన్నది. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటి తెలంగాణ నంబర్ వన్‌గా ఎదిగింది. ఐటీ ఎగుమతుల్లో బెంగళూరును మించిపోయింది. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, యాపిల్, ఫేస్‌బుక్ వంటి సంస్థలు హైదరాబాద్‌లో ఉండటం మనందరికీ గర్వకారణం. గ్రీన్‌కవర్ 7.7% పెరిగింది. సీఎం కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలవల్లే ఇది సాధ్యమైంది' అని వివరించారు. వైద్యవిద్యలో ఇంజినీరింగ్‌లో ఎక్కువగా మహిళలే ప్రవేశాలు పొందుతున్నారని, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లోను మహిళలు సత్తాచాటుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో 2014లో 2,850 ఎంబీబీఎస్ సీట్లుంటే ఇప్పుడు 10 వేలకు చేరాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించడంతో వైద్యం సామాన్యులకు చేరువ అవుతున్నదని తెలిపారు.

అభివృద్ధికే ఓటేయాలి
యువత అభివృద్ధిని నమ్మాలని, రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉండాలో ఆలోచించి ఓటు వేయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. యువ ఓటర్లు వాస్తవాలను గ్రహించాలని, సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. సినీస్టార్ రజినీకాంత్‌కు తెలంగాణ అభివృద్ధి అర్థమైంది కానీ, ఇక్కడి గజినీలకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. బీజేపీ డబుల్ ఇంజిన్ రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని, ఆరోగ్యసూచీలో ఉత్తరప్రదేశ్ చివరి స్థానంలో ఉన్నదని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఓట్ల కోసం కాకుండా, భవిష్యత్ బతుకులను ఆలోచించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, భవిష్యత్ బాగుకోరే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే గువ్వలపై

# రాళ్లదాడి

**హైదరాబాద్, నవంబర్ 11 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని కాంగ్రెస్ దాడులకు తెగబడుతున్నది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ రాయితో దాడిచేశారు. శనివారం రాత్రి ప్రచారం ముగించుకొని గువ్వల బాలరాజు వెళ్తుండగా, వంశీకృష్ణ తన అనుచరులతో తారసపడ్డారు. రెండు వర్గాలు పరస్పరం దూషణకు దిగాయి. ఓ వైపు కార్యకర్తలు రెచ్చగొట్టి బీఆర్ఎస్‌పైకి ఉసిగొల్పిన వంశీకృష్ణ, స్వయంగా రాయి తీసి విసిరి కొట్టడంతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నుదుటిపై బలంగా తాకింది. దీంతో కిందపడిపోయిన ఎమ్మెల్యేను అనుచరులు హుటాహుటిన దవాఖానకు తరలించారు.
తలకు బలంగా తాకటంతో గువ్వల అపస్మారక స్థితికి వెళ్లారు. నుదుటిపై తాకటంతో వాపు వచ్చిందని, పల్స్ పడిపోయాయని వైద్యులు చెప్పారు. ప్రాథ మిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. మొన్నటికి మొన్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్త కత్తితో దాడిచేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల కిందట రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ర్యాలీపై కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలోని కార్యకర్తలు రాళ్లదాడి చేశారు. స్వయంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాలకుర్తి సభలో అడ్డొచ్చిన కార్యకర్తలను తన్ని గాయపరిచారు. దాడులను రేవంత్‌రెడ్డి ప్రోత్సహిస్తుండటంతో కార్యకర్తలు సైతం గూండాగిరి ప్రదర్శిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. కాంగ్రె స్ దాడిని ఖండించారు.

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి.

దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శు భాకాంక్షలు చెప్పారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగన్న ఆయన.. దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని తెలిపారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు.

మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితంపై స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృతమవుతుందన్నారు. మనం పయనించే ప్రగతిపథంలో అడుగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకలశుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని సీఎం ఆకాంక్షించారు.

## ప్రముఖ నటుడు చంద్రమోహన్

# కన్నుమూత

**హైదరాబాద్, నవంబర్ 11 (అక్షరం న్యూస్):**
ప్రముఖ నటుడు చంద్రమోహన్ మృతిపట్ల ముక్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రమోహన్ దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించారని.. ఆయన మృతి తెలుగు చలన చిత్ర పరిశ్రమకు తీరనిలోటన్నారు. ఆయన స్ఫూర్తితో ఎందరో నటీనటులుగా ఎదిగారని చెప్పారు. తెలుగు, ఇతర భాషల్లో లక్షలాదిమంది అభిమానాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు.ప్రముఖ నటులు చంద్రమోహన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ అపోలో దవాఖానలో శనివారం ఉదయం 9.45 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు సోమవారం నిర్వహించనున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# అడుగు దూరంలో ఆర్టీసీ 'విలీనం'

అధికారులు ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాశారు. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాగానే 'అపాయింటెడ్ డేట్'ను ఖరారు చేయాలని నిర్ణయించారు. అపాయింటెడ్ డేట్‌ను ఖరారుచేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తేదీనుంచే ఆర్టీసీ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందుతారు.

ఈసీ అనుమతి కోసం ఎదురుచూపులు
రాష్ట్రంలోని 43 వేల మంది ఆర్టీసీ ఉద్యోగుల జీవితాలకు ఓ శాశ్వత భరోసాను కల్పించేందుకు ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఒక బిల్లును గత జూలై 31న రాష్ట్ర మంత్రిమండలి ఏకగ్రీవంగా ఆమోదించగా, ఆగస్టు ఆరున అసెంబ్లీ కూడా ఆమోద ముద్ర వేసింది. దీనిపై సెప్టెంబర్ 15న న్యాయశాఖ ద్వారా గెజిట్ పబ్లికేషన్ వెలువడింది. ఈ చట్టం అమలు తేదీ(అపాయింట్ డేట్)ని ఖరారుచేస్తూ రవాణాశాఖ పరిపాలనా విభాగం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సిన సమయంలో అక్టోబర్ 9న ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. తక్షణమే ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో విలీన ప్రక్రియ చివరిదశలో నిలిచిపోయింది.

ఎన్నికల నియమావళితో బ్రేకులు
తొలుత రాష్ట్ర గవర్నర్ ఈ బిల్లుపై కొర్రీలు వేస్తూ జాప్యం చేసినప్పటికీ చివరికి ఆమోదముద్ర వేయడంతో ఆర్టీసీ ఉద్యోగుల కష్టాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు మార్గం సుగమం అయింది. ఈ క్రమంలో విలీన ప్రక్రియ కొనసాగుతుండగానే, ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ రూపంలో ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల స్వప్నానికి మరోసారి బ్రేకులు పడ్డాయి. ఆర్టీసీ ఉద్యోగుల జీవితాలకు ఓ భరోసా అందించాలనే ఉద్దేశంతో నష్టాల్లో ఉన్న సంస్థను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొదటినుంచీ పలు రకాల ప్రయత్నాలు చేసింది. చివరికి వారిని ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయానికొచ్చింది.
ఎన్నికల కమిషన్ సానుకూలంగా స్పందించాలి: టీఆర్ఎంయూ
ఇప్పటికే అసెంబ్లీలో చట్టం అయినందున అపాయింటెడ్ డేట్ ఖరారు చేసేందుకు ఎన్నికల నియమావళి అడ్డంకి కారాదని ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల స్వప్నమైన ఈ అంశంపై ఎన్నికల కమిషన్ సానుకూలంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని యూనియన్ అధ్యక్షుడు ఆర్‌కే రెడ్డి, ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదయ్య తదితరులు విజ్ఞప్తిచేశారు.

## కరెంట్ కావాలా?

# కాంగ్రెస్ కావాలా?

పార్టీ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నేత దాసోజు శ్రవణ్ తదితరులతో కలిసి మంత్రి మాట్లాడారు. కరెంట్ విషయంలో రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రైతులకు 3 గంటలు చాలన్న దానిపై తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు విషయంలో కాంగ్రెస్‌కు ఒక విధా నమంటూ లేదని ఎద్దేవా చేశారు. కరెంట్ విషయంలో రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు కరెంట్ వద్దన్న కాంగ్రెస్‌ను ఊరి పొలిమేరల దాకా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.
అమెరికాలో చెప్పింది తొందరపాటు అనుకున్నాం
అమెరికాలో రేవంత్ తొందరపాటున రైతులకు 3 గంటల కరెంటే చాలని చెప్పి ఉంటారని అనుకున్నామని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రైతులపై అవగాహనలేమిని, దుర్మార్గమైన వైఖరిని కుండబద్దలు కొట్టినట్టు మరోసారి రేవంత్‌రెడ్డి వెల్లడించారని కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పుడిప్పుడే దరికి వస్తున్న రైతన్నలను కాంగ్రెస్ మరింత ఆందోళనకు గురిచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్తం పార్టీ నిజస్వరూపాన్ని గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతుబంధుపై 70 లక్షల మంది రైతులను భిక్షగాళ్లతో పోల్చిన రేవంత్‌రెడ్డి తక్షణమే రైతులోకానికి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో వ్యవసాయదారులకు క్రాప్ హాలీడేలు, పరిశ్రమలకు పవర్ హాలీడేలేనని అన్నారు. ఆ పార్టీ కరెంట్ విధానంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమెరికా పర్యటన నుంచి పదే పదే బరితెగించి బాహాటంగా అదే వైఖరిని రేవంత్‌రెడ్డి ప్రకటిస్తున్నారని ఉదహరించారు.

మెడ మీద మోదీ కత్తిపెట్టినా!
తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రైతుల మోటర్లకు మీటర్లు పెట్టేందుకు ఒప్పుకునేది లేదని తెగేసి చెప్పింది సీఎం కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. రైతుల కోసం 30 వేల కోట్లు వదులుకున్నాం కానీ, మోటర్లకు మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదని చెప్పారు. రైతుబంధును కాపీ కొట్టి కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని తెచ్చిందని, అలాగే 11 రాష్ట్రాలు రైతుబంధును పోలిన పథకాన్ని తెచ్చే అనివార్య పరిస్థితిని కల్పించిన ఘనత, చరిత్ర బీఆర్ఎస్‌దేనని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ వందల కేసులేసి ప్రాజెక్టులను అడ్డుకోవాలని చూసినా, పెండింగ్ ప్రాజెక్టులు రన్నింగ్ ప్రాజెక్టులు అయ్యాయని, కాళేశ్వరం పూర్తిచేసి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరలో పూర్తిచేయబోతున్నామని చెప్పా రు. రైతులను అవమానపర్చిన కాంగ్రెస్‌ను ఊరూరా నిలదీయాలని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో ఓడిపోతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ చేస్తు న్న డిక్లరేషన్లు చిత్తుకాగితాలతో సమానమని కొట్టిపారేశారు. కుటుంబసభ్యులకు టికెట్లు ఇవ్వకూడదని ఉదయ్‌పూర్‌లో చేసిన డిక్లరేషన్ ఉదయించకుండా నే అస్తమింపజేసింది కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు

# ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం తేదీ, సమయం, వేదిక చెప్పండి..!

**3 సార్లు కరీంనగర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది , నేడు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ కరీంనగర్ చేసిందెంటి..? లైట్లు, తీగల వంతెనలే అభివృద్ధి అనుకుంటే ఎట్లా..? ప్రజా సంక్షేమం అభివృద్ధి వద్దా..?**

**కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులను అభివృద్ధి పేరిట అడ్డగోలుగా దోచుకుంటున్నారు**

**సివిల్ సప్లై మంత్రిగా ఒక్క రేషన్ కార్డు ఇప్పించలేని దద్దమ్మ మంత్రి ..!**

**మీ అధికార దాహం కోసం విచ్చలవిడి డబ్బు , మద్యంతో యువత ,ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారు**

**మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ వ్యాఖ్యలు**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, 11 నవంబర్,(అక్షరం న్యూస్)**

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ సుమారు 8000 కోట్ల అభివృద్ధి పనుల వివరాలను తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నామని, అనవసరంగా ఎంపీపై వ్యాఖ్యలు చేసే బిఆర్ఎస్ నాయకులు, మంత్రి, మేయర్ లకు దమ్ముంటే చర్చకు సిద్ధం కావాలని, తేదీ, సమయం, వేదిక వేదిక ఖరారు చేస్తే మీడియా సాక్షిగా వివరాలు ఇస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ సవాల్ చేశారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో కార్పొరేటర్లు బిజెపి జిల్లా పదాధికారు లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండి , ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, అభివృద్ధి కోసం ఆలోచన చేసే బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నేతలకు, మేయర్ సునీల్ రావుకు లేదన్నారు. బండి సంజయ్ కుమార్ బిఆర్ఎస్ నేతల్లా ఏలాంటి లంగా దందాలు, దొంగ దందాలు చేసే రకం కాదని, మీ లెక్క భూకబ్జాలు చేసే రకం కాదని ఘాటుగా విమర్శించారు. ఎంపీ బండి సంజయ్ కుమార్, మంత్రి గంగుల కమలాకర్ వ్యక్తిత్వం, వ్యవహార శైలి గురించి కరీంనగర్ ప్రజానీకానికి పూర్తిగా తెలుసని, బండి సంజయ్ ధర్మం కోసం ఆరాటపడి కొట్లాడుతే, ఇన్నేళ్లుగా అధికారంలో ఉన్న కరీంనగర్ మంత్రి గంగుల కమలాకర్ దేనికోసం కొట్లాడిందని ప్రస్తుతం ప్రజలంతా ఆలోచన చేస్తున్నారన్నారు. సివిల్ సప్లై మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ కనీసం ఒక్క కొత్త రేషన్ కార్డు ఏ ఒక్కరికైనా కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో ఇప్పించారా..? ఆ శాఖకు మంత్రిగా ఉండి రేషన్ కార్డు ఇప్పించలేని దద్దమ్మ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ అభివృద్ధి చేశామంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. రేషన్ కార్డు లో కనీసం కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడానికైనా అవకాశం కల్పించలేని మంత్రి గంగుల పనితీరు ఏందో ప్రజలందరికీ అర్థమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ లో అభివృద్ధి పనులు చేపట్టి ,లైట్లు తీగల వంతన లే తమ అభివృద్ధి అన్నట్టు ప్రజల ను మభ్యపెడుతూ, నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ని మంత్రి విస్మరించారు. ముఖ్యంగా తన అధికార దాహం కోసం యువతను, ప్రజానీకాన్ని డబ్బు మద్యంతో ప్రలోభ పెట్టి వాళ్ల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తమ స్వలాభాల కోసం నాసిరకం కాంట్రాక్టు పనులతోకరీంనగర్ ను అడ్డగోలుగా దోచుకుంటున్న బిఆర్ఎస్ నేతలు,మేయర్లు ఇకపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. దమ్ముంటే ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి విషయంలో, మంత్రి గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలు, మీడియా సమక్షంలోనే చర్చించుకుందామన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పొరేటర్లు దుర్శెట్టి అనుప్ , రాపర్తి విజయ , కోలగని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్, బండ రమణారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మైనార్టీ డిక్లరేషన్ తో మైనార్టీలలో నూతనోత్తేజం,

**బి ఆర్ ఎస్, ఎంఐఎం బిజెపి పార్టీలు మైనారిటీ ద్రోహులు,**

**కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు ములకల ప్రవీణ్**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, 11 నవంబర్,(అక్షరం న్యూస్)**

మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన, ఆర్థిక ప్రగతి సాధికారత ద్వారా ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లోపు కుల గణన ప్రభుత్వ ఉద్యోగాల్లో విద్యాసంస్థల్లో సంక్షేమ పథకాల్లో మైనార్టీల తో సహా (బిసి-సి, బిసి ఇ) అన్ని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు. మైనారిటీల బడ్జెట్ రూపాయలు 4000 కోట్లకు పెంపు బడ్జెట్ నిధుల వినియోగాన్ని నిర్ధారించ దానికి ప్రత్యేకం గా మైనార్టీల సబ్ ప్లాన్ తీసుకొస్తాం. నిరుద్యోగ మైనార్టీ యువతకు మహిళలకు సబ్సిడీ రుణాలను అంద జేయుటకు ఏటా 1000 కోట్లు కేటాయింపు. విద్య ఉపాధి అబ్దుల్ కలాం తోఫా ఏ తాలిం పథకం ద్వారా పీహెచ్డీ ఎంఫిల్ పూర్తి చేసిన ముస్లిం క్రిస్టియన్స్ కు ఇతర మైనార్టీ యువతకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, రూపాయలు లక్ష, గ్రాడ్యుయేషన్ కి 25000, ఇంటర్ కు 15000, పదవ తరగతి పాస్ అయిన వారికి 10000, తెలంగాణ సిక్కు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు, వక్ఫ్ బోర్డు మైనార్టీ క్రిస్టియన్ కార్పొరేషన్, హాజ్ హౌస్, ఉర్దూ అకాడమీ మొదలైన మైనార్టీ సంస్థల్లో ఖాళీల భర్తీ,ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియమాకానికి ప్రత్యేక డి ఎస్ సి,

హక్కులు సంస్కృతి పరిరక్షణ, అన్ని మతాల మత పెద్దలతో పాటు ఇమాములు మ్యూజిన్లు ఖాధీములు పాస్టర్లు గ్రంధిలకు నెల వేతనం పదివేల నుండి 12 వేలకు పెంపు, వక్ బోర్డు ఆస్తుల రికార్డులను డిజిటలైజేషన్ ఆక్రమణకు గురైన వక్ఫ్ బోర్డు ఆస్తుల స్వాధీనం, ముస్లిం క్రిస్టియన్స్ స్మశాన వాటిక లకు రక్షణ భూముల కేటాయింపు,

మౌలిక సదుపాయాలు సంక్షేమం, ఇల్లు లేని ముస్లిం క్రిస్టియన్స్ సిక్కు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇంటి స్థలం, రూపాయలు ఐదు లక్షలు, ముస్లిం క్రైస్తవులు సిక్కు కొత్తగా పెళ్లయిన జంటలకు 1,60,000, ఇలాంటివి కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరుగుతుంది.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అంశాలపై కేటీఆర్ ఏం మాట్లాడతారో వారికే అర్థమవుతలేదు , మైనార్టీలను బీసీలను విభజించే విధంగా డిక్లరేషన్ ఉందని విమర్శించడం జరిగింది. మరి మీ టిఆర్ఎస్ తొమ్మిదిన్నర సంవత్సరముల ప్రభుత్వ కాలంలో మైనార్టీలకు ఏ విధంగా లాభం చేశారో చెప్పాలి, మీ బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలు మైనార్టీలకు ప్రవేశపెట్టినారు, ఇది అసెంబ్లీ సాక్షిగా చెప్పినారు కానీ ఎవరికి కూడా లబ్ధి చేకూర లేదు, క్రిస్టియన్ మైనార్టీల కోసం హైదరాబాదులో నాలుగు చోట్ల శంకుస్థాపనలు చేశారు అది ఇంతవరకు పూర్తి కాలేదు ఇతర కమ్యూనిటీకి చెందిన వారికి భవనాలు నిర్మించి ఇచ్చినారు. రాబోయే ఎన్నికల్లో మైనారిటీల సత్త చూపించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి చెందేలా చేస్తాం, బి ఆర్ ఎస్ ఎంఐఎం బిజెపి మూడు పార్టీలు ఏకమై కాంగ్రెస్ పార్టీని ఓడించాలని చూస్తున్నాయి. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. ముస్లింలు కూడా ఎంఐఎం పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు, ఎన్నికల్లో జరగబోయే ఇతర రాష్ట్రాల్లో నిర్ణయం అభ్యర్థులను నిలిపి పోటీ చేస్తుంది, తెలంగాణలో మాత్రం ఎంఐఎం అభ్యర్థులను నిలపడం లేదు, ఇదంతా మిత్రపక్షమైన బీఆర్ఎస్ కు సహకరించడం కోసమే, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ లో అజహరుద్దీన్ ను పోటీకి నిలిపితే అక్కడ ఎంఐఎం అభ్యర్థిని పోటీలో నిలుపుతుంది, గోషామహల్ లో బిజెపి అభ్యర్థి రాజాసింగ్ ఎంఐఎం అభ్యర్థిని నిలపాలని అసదుద్దీన్ కు సవాల్ విసిరిన విసిరిన కూడా పోటీలో పెట్టడం లేదు, ఇదంతా బి.ఆర్.ఎస్.ఎం.ఎం బిజెపి వారు అంతర్గతంగా సహకరించుకోవడం, బి ఆర్ ఎస్ పార్టీని ఓడించడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదులు చర్చిల్లో ప్రచారం చేస్తామని పత్రికా ముఖంగా తెలియ జేస్తున్నాము. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు సయ్యద్ అఖిల్ లైక్ నిహాల్ ఫిరోజ్ కరీం ఫిరోజ్ కలిముద్దీన్ సాజిద్ మహమ్మద్ అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షా యాభైవేల విలువచేసే గంజాయి పట్టివేత



ఈరోజు అనగా 11.11.2023 రోజున కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ భాస్కర్ రెడ్డి మరియు జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు ల ఆదేశాల మేరకు ఎక్సైజ్ స్టేషన్ కరీంనగర్ అర్బన్ సిఐ తాతాజీ నేతృత్వంలో రామ్ నగర్ వద్ద రూట్ వాచ్ నిర్వహించి 750 గ్రాముల ఎండు గంజాయిని మరియు ఒక వాహనాన్ని మొబైల్ ఫోన్ ని స్వాధీనం చేసుకున్నారు. సిఐ తాతాజీ మీడియాకి తెలుపుతూ గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తి రాజస్థాన్ కు చెందిన హుకమా రామ్ పునియా(41) గా పేర్కొన్నారు అతను గత కొద్ది కాలం గా బావు పేటలో నివాసం ఉంటూ రాజస్థాన్ నుండి గంజాయి తెచ్చి కరీంనగర్ లోని పలు ప్రాంతాలకు వెళ్లి గంజాయి విక్రయిస్తున్నట్లు తెలపడం జరిగింది. నిందితున్ని అరెస్ట్ చేసి కేసును దర్యాప్తు చేస్తున్నామని, అతడి వద్ద నుండి 750 గ్రాముల గంజాయిని, ఒక బైక్ ని మరియు మొబైల్ ఫోన్ ని స్వాధీనం చేసుకున్నామని సీజ్ చేసిన గంజాయి విలువ మార్కెట్లో సుమారుగా 150000 రూపాయలు ఉంటుందని తెలిపారు.ఈ దాడుల్లో యస్ ఐ లు నరేష్, రూప, హెడ్ కానిస్టేబుల్ లు శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లు జగన్, మహేష్, రాము, శంకర్, ప్రేమలత పాల్గొన్నారు.అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ స్టేషన్ వారు ప్రత్యేకంగా గంజాయి నియంత్రణకు ప్రత్యేకమైన నిఘా బృందాలను ఏర్పాటు చేశారని ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 8712658808 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## యువత ఉద్యోగ కల్పనకు కృషి చేస్తా..

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్**



కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజూరాబాద్ /నవంబర్ 11 (అక్షరం న్యూస్) నియోజకవర్గంలో మండలానికో స్టడీ సెంటర్, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసి యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, అలాగే పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. తెలంగాణ జన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినందుకు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. హుజూరాబాద్ ను పివి జిల్లాగా ఏర్పాటు చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువత సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాం మండలంలోని సింగపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ ఇంటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాన్, జగ్గారెడ్డి, బొనగాని రవీందర్, డి. వెంకట మల్లయ్య, అరికిల్ల స్రవంతి, మెరె గణేష్, జిల్లా నాయకులు సతీష్ యాదవ్, కనకం కుమారస్వామి, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలోపాల్గొన్న విజయరమణారావు సతీమణి

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని 24 26 వ వార్డు ల్లో ఇంటింటా ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణ రావు సతీమణి పావని

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఈనెల 30 న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయమని కోరారు ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని 24,26 వ వార్డుల్లో ప్రతీ గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ వివరించి ముఖ్యంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ప్రతి నెల 2500 మరియు 500 లకే గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందని అలాగే ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని కోరుతూ ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేస్తున్న మోసాలను అందరికీ వివరించిన విజయరమణ రావు సతీమణి ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ జడ్పిటిసి యాట దివ్య రెడ్డి మాజీ ఎంపిపి సదవేని సునీత మాజీ ఎంపీటీసీ ఈర్ల స్వరూప మరియు తదితరులు పాల్గొన్నారు



## కొనాయపల్లి గ్రామంలో గడప గడప కు కాంగ్రెస్...!

**ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్,వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అది శ్రీనివాస్.**
**అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్తులు.**
**కొనాయపల్లి లో కాంగ్రెస్ లో కి భారీ చేరికలు.**
**కాంగ్రెస్ పార్టీలో చేరిన 100 మంది వివిధ పార్టీల నాయకులు.**
**కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్వాయిపాపన్న జిల్లా ప్రధానకార్యదర్శి పర్శరాములు.**
**కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు చింతపంటి రామస్వామి.**
**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్.**
**అది శ్రీనివాస్ ను భారీ మెజారిటీ గెలిపిస్తాం అని పిలుపునిచ్చారు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 11 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ 13వ వార్డు కోనేపల్లి గ్రామంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్మాట్లాడుతూ తన పై ఇంతటి ప్రేమ అనురాగలు చూపించి అపూర్వ స్వాగతం పలికిన గ్రామసఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారెంటీగా అమలు చేయడంతో పాటు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు..ప్రభుత్వం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు.. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రన్నీ అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత కేసీఆర్ సర్కారుకె దక్కుతుందన్నారు.. ఉమ్మడి రాష్ట్రంలో భూముల అమ్మకమ జరగలేదని కానీ స్వరాష్ట్రంలో భూముల అమ్ముకున్నారని అన్నారు..అధికార పార్టీ వారు డబ్బు సంచులతో వస్తున్నారని ప్రజలు గ్రహించాలని కోరారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు..నేను మీ ఇంటి బిడ్డగా వస్తున్నానిఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు..

## కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో కల 12 బూత్ లలో ప్రచారం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, 11 నవంబర్,(అక్షరం న్యూస్)**

శనివారం కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో కల 12 బూత్ లలో ఇంఛార్జిల ఆధ్వర్యంలో 100 ఓట్ల ఇంఛార్జి లు ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు పట్టణంలో గల 45, 46, 49, 50, బూతుల లో వారి వెంట ఇంటింటికి తిరిగి మంత్రి గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధి పనుల గురించి, వివరిస్తూ వారిని ఓట్లు అభ్యర్థించడం జరిగింది.గంగుల కమలాకర్ ను నాలుగోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తే కొత్తపల్లి మున్సిపల్ పట్టణాన్ని కౌన్సిలర్లు అందరి సహకారంతో మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలియ జేశారు. వీరి వెంట నాయకులు బండ గోపాల్ రెడ్డి, మరియు గుణాల రమేష్, మరియు జేరిపోతుల శివ, సుంకే సత్యనారాయణ, మరియు 100 ఓట్ల ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 11/అక్షరం న్యూస్:**

స్వాతంత్ర సమరయోధు డు భారతరత్న భారతదేశ తొలి విద్యాశా ఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని శనివారం ప ట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గు రుకుల పాఠశాలలో జాతీయ విద్య దినోత్స వం మైనారిటీసంక్షేమదినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అ ర్పించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పల్ పద్మ సుధాకర్ మాట్లాడుతూ ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చే యాలని ఆయన జీవిత చరిత్రను ఆదర్శం గా తీసుకోవాలి సూచించారు ఆయన జీవి త చరిత్రనుఆయన జాతికి అందించిన సే వలను విద్యార్థులకు వివరించారు అనంత రం విద్యార్థులుసాంస్కృతిక కార్యక్రమాల ను నిర్వహించారు ఆటల పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారుఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందినఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొ న్నారు

## సైదులు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైరా ఎమ్మెల్యే అభ్యర్థి రాందాస్ నాయక్

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..బాదావత్తు సైదులు నాయక్**

**ఖమ్మం/వైరా నవంబర్ 11 (అక్షరంన్యూస్)**

వైరా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాలోతు రాందాస్ నాయక్ ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదావత్ సైదులు నాయక్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ మర్యాదపూర్వం కలిశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను నిలబడుతున్న సందర్భంగా తనకు మద్దతుగా నిలవాలని కోరారు. సైదులు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి: జాజాల సురేందర్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 11/అక్షరం న్యూస్:ఈనెల15నఎల్లారెడ్డిలో జ రిగే ప్రజాఆశీర్వాద సభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చివిజ యవంతంచేయాలనిఎల్లారెడ్డి ఎమ్మెల్యే బి ఆర్.ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ అన్నా రు శనివారం ఎమ్మెల్యే ఫామ్ హౌస్ లో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉం దని రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడైన తరు వాత పార్టీలో బీసీ నాయకులకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోఒక్కబిసి నాయకు నికి టికెట్ కేటాయించకపోవడం బీసీలకు తీరని అన్యాయంచేయడమేనని అన్నారు కాంగ్రెస్ పార్టీలో స్థానిక నేతలు కరువయ్యా రని స్థానికేతరులకు నాలుగుసీట్లను కేటా యించడమేదానికినిదర్శనమనిఅన్నారు కాంగ్రెస్ పార్టీ బిసిలను అనిచివేసిందే తప్ప వారిని పట్టించుకున్న పాపాన పోలేదని ఆ రోపించారు.కాంగ్రెస్ పార్టీ బిసిడిక్లరేషన్ ప్రక టించడం దయ్యాలువేదాలు వల్లించడం లాంటిదేనని విమర్శించారు.బిసిడిక్లరేషన్ ఒక డ్రామా మాత్రమేనని ప్రజలు ఇలాంటి డిక్లరేషన్లను నమ్మే స్థితిలో లేరని అన్నారు. గతంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 4 5 గురు బిసి ఎమ్మెల్యేలుఉండేవారని ప్ర స్తుతం కాంగ్రెస్ పార్టీ కు బిసి అభ్యర్థుల అ వసరమేలేదని బిసిలనుపక్కన పెట్టిన ఘ నత ఒక్కటిపిసిసి అధ్యక్షునికే దక్కిందని ఎద్దేవా చేశారు.స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఎక్కువ సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అధికారంలో ఉన్నప్పుడు బి సిలు గుర్తుకు రాలేదా అని సూటిగా ప్రశ్నిం చారు కాంగ్రెస్ ఎప్పుడు కూడా డిక్లరేషన్ లకు కట్టుబడి ఉండదని తెలిపారు. కాంగ్రె స్ గతంలో చేసిన పంచవడి తీర్మాణం ప్రకా రం ఒక కుటుంబంలోఒక్క వ్యక్తికి మాత్రమే టికెట్,3 సార్లు పోటీ చేసినవారికి టికెట్ ని రాకరణ జరిగేదని అటువంటి తీర్మానాన్ని తుంగలో తొక్కిన ఘనత కేవలంరేవంత్ రె డ్డికే దక్కిందనితీవ్రస్థాయిలోధ్వజమెత్తారు. రాష్ట్రంలో 34 మంది బిసిలకు టికెట్లను కే టాయిస్తానని 22 మందికి మాత్రమే టికెట్ లను కేటాయించి వందలకోట్లరూపాయల కుటికెట్లను అమ్ముకున్నారనిఆరోపించారు రేవంత్ రెడ్డి అంటేనే రేటెంత రెడ్డి అని ఎ ద్దేవా చేశారు దీనికి నిదర్శనమే ఎన్నో ఏళ్లు గా కామారెడ్డి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకున్న షబ్బీర్ అలీను సైతం బేరం కుదరక నిజామాబాద్ అర్బన్ టికెట్ కేటాయించాడని



విమర్శించారు. బిసిలకు సముచిత స్థానం కల్పించింది కేవలం సీఎం కేసీఆర్ సర్కార్ మాత్రమేనని ఈ సందర్భం గా ఆయనగుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమం త్రి చంద్రశేఖర రావు బిసిలను గుండెల్లో పె ట్టుకుని కాపాడుకుంటున్నారనిఅన్నారు కురుమగొల్లలకు గొర్రెలు మేకలను గంగ పుత్రులకు ఉచిత చేపపిల్లల పంపిణీ తో పాటు చేపలను పట్టణాలలో అమ్ముకోవడా నికి వాహన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చే శారని రజకులు మంగలి కులస్తులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తూ 1 000 కోట్లతో బిసి కార్పొరేషన్ నుఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ సర్కార్ దేనని గుర్తు చేశారుఈ సమావేశంలో బీ అర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సతీష్ నాగిరెడ్డి పేట్ జ డ్పీటిసి మనోహర్ రెడ్డి సొసైటి ఛైర్మన్ ఎగు ల నర్సింలు నాయకులు ఇమ్రాన్ సాజిద్ తి రుపతి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచు లు ఎంపిటిసిలు తదితరులు ఉన్నారు.

# బీసీ బిడ్డకి అండగా మేముంటాం ఆది శ్రీనివాస్...!

**నమ్మిన బిజెపి పార్టీ నట్టేట్లో ముంచింది.**

**తుల ఉమ బాధలు పట్టించుకోవడానికి ముందుకు వచ్చిన ఏఐసిపి కార్యదర్శి కేరళ ఎమ్మెల్యే విష్ణునాథ్. ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఈటల వెంటే నడుస్తారా..?**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 11 (అక్షరం న్యూస్):**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ గా పనిచేసిన తుల ఉమ రాజకీయ భవిష్యత్తు గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారు. ఓ వైపున వివిధ వర్గాల నుండి సానుభూతి మాటలు, మరో వైపున తాను ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న విషయంపై తర్జన భర్జన పడుతున్న ఆమె గురించి వేములవాడ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. బీజేపీ అధిష్టానం చివరి నిమిషంలో ఇచ్చిన షాకు నుండి ఇంకా తేరుకోని ఉమ రెండు మూడు రోజుల్లో తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్తున్నారు. కానీ ఆమెకు టికెట్ నిరాకరించిన తీరుతో నియోజకవర్గంలో మరింత సానుభూతి పెరిగింది. ఈ దశలో ఆమె తీసుకునే నిర్ణయం వల్ల ఇక్కడి అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం లేకపోలేదు.

పరామార్శల వెల్లువ...

అయితే చివరి రోజు కావడంతో శుక్రవారం తుల ఉమ నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెల్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధిష్టానం బీఫారం చెన్నమనేని వికాస్ రావు పేరిట పంపించి షాకింగ్ డెసిషన్ తీసుకుంది. ఉదయం పంపిన తుది జాబితాలో కూడా తన పేరే ఉండడంతో ధీమాతో ముందుకు సాగిన తుల ఉమ ర్యాలీలో ఉన్నప్పుడు వేములవాడ అభ్యర్థిని బీజేపీ అధిష్టానం మార్చేసిందన్న సమాచారం అందుకున్నారు. దీంతో కన్నీరు మున్నీరుగా విలపించిన తుల ఉమ అగ్రవర్ణ సామాజిక వర్గాలకు వ్యతిరేకంగా కామెంట్ చేశారు. దొరల తీరుపై విరుచుకపడిన తీరు అందరినీ ఆలోచనలో పడేసింది. ఈ క్రమంలో వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ తుల ఉమ ఇంటికి వెళ్లి పలకరించి బీజేపీ అధిష్టానం తీరుపై మండిపడ్డారు. బీసీ బిడ్డకు చివరి నిమిషంలో అన్యాయం చేయడం సముచితం కాదని వ్యాఖ్యానించినట్టుగా తెలుస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో తనకు బాసటగా నిలవాలని, తన గెలుపునకు సహకరించాలని తుల ఉమను ఆది శ్రీనివాస్ అభ్యర్థించగా తానిప్పుడే ఏ నిర్ణయం తీసుకోలేనని రెండు మూడు రోజుల్లో నిర్ణయం వెల్లడిస్తానని అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు ఒకరు కూడా ఫోన్ చేసి బీజేపీ పార్టీ తీసుకున్న నిర్ణయం తీరును తప్పిపట్టినట్టు సమాచారం. మరోవైపుననియోజకవర్గంలోని తుల ఉమ అనుచరులతో పాటు వివిధ వర్గాలకు చెందిన వారు కూడా ఆమె పట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

ఈటల వెంటే నడుస్తారా..?

2021లో అనూహ్య పరిణామాల నేపథ్యంలో గులాభి దళం నుండి బయటకు రావల్సి వచ్చిన మాజీ మంత్రి ఈటల రాజేందర్ తో పాటు తుల ఉమ కూడా బీజేపీలో చేరారు. అప్పటికే అధినేత కేసీఆర్ పై కినుక వహించిన ఉమ చాలా కాలంగా మౌనంగా ఉంటూ వచ్చారు. 2018 ఎన్నికల్లోనే టికెట్ ఆశించినప్పటికీ తనను పట్టించుకోలేదన్న వేదనతో తుల ఉమ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఈటల రాజేందర్ బీజేపీలోకి చేరడంతో ఆయనతో పాటు కాషాయం కండువా కప్పుకున్నారు. జనశక్తి ఉద్యమంలో పనిచేసిన తుల ఉమ స్వరాష్ట్ర సాధన కోసం ఏర్పడిన ఉద్యమ పార్టీలో చేరి జడ్పీ ఛైర్ పర్సన్ గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. బీజేపీలో చేరినప్పుడు కూడా ఈ



అంశాన్ని అంత సీరియస్ గా పట్టించుకోని బీజేపీ నాయకత్వం బీఫారం విషయం వచ్చే సరికి ఆమె కారణంగా పార్టీ క్యాడర్ ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఈ కారణంగానే ఆమెకు టికెట్ నిరాకరించినట్టుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ మరో అంశం కూడా ప్రచారంలో ఉంది. సంగారెడ్డి అభ్యర్థి ఎంపిక విషయంలో ఈటల రాజేందర్ తన సామాజిక వర్గానికి చెందిన నేతకు టికెట్ ఇవ్వాలని పట్టుబట్టారు. వేములవాడ, సంగారెడ్డి టికెట్ల విషయంలో ఈటల ఏమాత్రం తగ్గకుండా అధినాయకత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో సంగారెడ్డి టికెట్ విషయంలో తన సామాజిక వర్గానికి చెందిన పులిమామిడి రాజుకు ఇవ్వల్సిందేనని ఈటల తేల్చి చెప్పడంతో వేములవాడ టికెట్ విషయంలో కొంత వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి వచ్చినట్టుగా తెలుస్తోంది. దీంతో ఈటల రాజేందర్ పూర్తి స్థాయిలో తుల ఉమ టికెట్ విషయంలో అండగా నిలవలేకపోయారన్న వాదనలు

బీజేపీ వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈటల వెన్నంటి బీజేపీలోనే తుల ఉమ కొనసాగుతారా లేక తన భవిష్యత్తు కోసం పార్టీ మారుతారా అన్న విషయంపై క్లారిటీ రావడం లేదు. అభ్యర్థిత్వం మారిపోయిన తరువాత మీడియాతో మాట్లాడిన తుల ఉమ దొరలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ దశలో బీఆర్ఎస్, బీజేపీ

పార్టీలకు చెందిన ఇద్దరు అభ్యర్థులు కూడా 'వెలమ' సామాజిక వర్గానికి చెందిన వారే కావడంతో ఆమె ఉన్న పార్టీలోనే కొనసాగుతారా లేక బీఆర్ఎస్ లోకి వెళ్లి తాను వ్యతిరేకిస్తున్న సామాజిక వర్గాలకు అనుకూలంగా ప్రచారం చేస్తారా అన్నదే పజిల్ గా మారింది. ఈ నేపథ్యంలో వేములవాడలో బీసీ కార్డు నినాదంతో ముందుకు సాగి తన ప్రతీకారం తీర్చుకుంటారా అన్న చర్చ కూడా చర్చ సాగుతోంది. ఏది ఏమైనా తుల ఉమ ఫైనల్ నిర్ణయం తీసుకుని తన మద్దతు ఎవరికి ప్రకటిస్తారో అన్న సస్పెన్స్ వీడాలంటే మాత్రం ఆమె వైఖరిని వెల్లడించే వరకూ వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు ఎదురుదెబ్బ బీఎస్పీలోకి వలసలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్**

బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో పెద్దపల్లి స్వగృహం నందు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు పార్టీలలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష పెద్దపల్లి మండల జడ్పిటిసి బండారి రామ్మూర్తి ఆధ్వర్యంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ చింతపండు సంపత్ బీఎస్పీ లో చేరగా వారితో పాటు అప్పన్నపేట బీఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ బంగారి రవికుమార్ మాజీ ఉప సర్పంచ్ చింతపండు రమాదేవి గౌడ సంఘం మండల యూత్ మేంబర్ వెలిచాల సమ్మయ్య యాదవ్ సంఘం యూత్ మెంబర్ రేషనేని నవీన్ యాదవ్ సంఘం మెండె చంద్రమౌళి పార్టీలో చేరారు అలాగే సిరవేణి స్వప్న ఆధ్వర్యంలో పెద్దంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బండి వెంకటేష్ బీఆర్ఎస్ వైస్ యూత్ ప్రెసిడెంట్ గరికంటి రామకృష్ణ బండ సంపత్ పిడుగు రాజు పూలు దాసరి అజయ్ కొండేల్ల భూమేష్ తో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది వాడుకాపూర్ గ్రామ ప్రస్థుత ఉపసర్పంచ్ రేశవేని సతీష్ కుర్మపల్లి గ్రామ ఉపసర్పంచ్ చిప్ప శ్రీనివాస్ బొంపల్లి గ్రామ మాజీ వార్డ్ మెంబర్ మారుపాక రమేష్ కాసులపల్లి వాడుకపూర్ కురుమపల్లి బొంపల్లి పెద్దపల్లి పట్టణం 28వ వార్డుల నుండి పెద్ద ఎత్తున బీఎస్పీలో పార్టీలోకి ఆహ్వానించి వారికి కండువా కప్పిన పెద్దపల్లి బిఎస్పి అభ్యర్థి దాసరి ఉష ఈ కార్యక్రమంలో బీఎస్పి అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ కో కన్వీనర్ దేశబోయిన అఖిల బీఎస్పీ నాయకులు పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమురయ్య పెద్దపల్లి మండల జడ్పిటిసి బండారి రామ్మూర్తి పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్ పోతాని పురుషోత్తం సీరవేని స్వప్న కొండముది వెంకటేష్ ఎస్కే అబ్బు నాయకులు కార్యకర్తలు మహిళ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రచారంలో దూసుకుపోతున్న వడ్డేపల్లి





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 11/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి నియో జకవర్గంలోని ఆయా గ్రామాలలో విస్తృతం గా పర్యటిస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నా రు ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని తిమ్మాపూర్ తిమ్మాపూర్ తం డా కొత్తపల్లి గండిమాసానిపేట గ్రామాలలో పర్యటించి బిజెపికి ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరుతున్నారు బిజెపికి ఒక అవకాశం కల్పించి ధర్మం పక్షాన నిలబ డాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఆ యన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 6 గ్యారంటీ పథకాలపై ఇంటింటా ప్రచారం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 11/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని కొక్కొండ గ్రామంలో శనివారం కాంగ్రె స్ పార్టీ నాయకులు కార్యకర్తలుఇంటింటా ప్రచారం చేపట్టారు గ్రామంలోని గడప గడ పకు6 గ్యారంటీ పథకాల కార్డులను అంద జేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరా రు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరా రు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షుడు అజహర్ ఎంపీటీసీ శ్రీధర్ గౌ డ్ పార్టీ నాయకుడు కురుమ సాయిబాబా సోమిర్యాగడి తండా సర్పంచ్ గణేష్ తదిత రులు పాల్గొన్నారు

## చిట్టి పొట్టి సన్న రకం వడ్లపై క్షేత్ర ప్రదర్శన

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

మండలంలోని కొత్తపెల్లిలో జీనేక్స్ సీడ్స్ ఆధ్వర్యంలో చిట్టి పొట్టి అనే సన్న రకం పై క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది. రైతులు పెద్ద ఎత్తున హాజరకాగా వారికి చిట్టి పొట్టి సన్న రకం అధిక దిగుబడులు మరియు రోగాలను తట్టుకుంటుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్ లక్ష్మణ్ శివ మరియు డీలర్ కృష్ణ సాయి ఫర్టిలైజర్ వినయ్,రైతులు పాల్గొన్నారు.



## మంత్రి కొప్పుల సమక్షంలో బీఆర్ఎస్ లోకి బీజేపీ సీనియర్ నేత



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

ఎండపల్లి మండలం పాతగూడూరు బీజేపీ సీనియర్ నాయకుడు పొనుగోటి యుగంధర్ రావు తన అనుచరులతో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరారు. రాష్ట్రంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామ రక్షగా ఉన్నాయని చెప్పారు. ధర్మపురి నియోజకవర్గం నుంచి కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించు కుంటామని చెప్పారు. పార్టీ లో చేరిన వారికి మంత్రి కొప్పుల ఈశ్వర్ గులాబీ కండువా కప్పారు.

## చిన్నారిని ఆశీర్వదించిన చల్లా జ్యోతి.

**హన్మకొండ/పరకాల/ నవంబర్ 11, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షురాలు గంట కళావతి వెంకటేశ్వర్లు మనువరాలు చిన్నారి శ్రీక్రీతి మొదటి జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి సతీమణి చల్ల జ్యోతి. ఆమెతోపాటు పరకాల ఏఎంసీ డైరెక్టర్ ఈర్ల పాప, మహిళా నాయకురాలు సాంబరాజు జ్యోతి, రోజా ,అంబిర ఉమా తదితరులు పాల్గొన్నారు.




## ఆయుష్మాన్ భవ ఆధ్వర్యంలో ఆరోగ్యమేళ




**కోహెడ/సిద్దిపేట, నవంబర్ 11(అక్షరం న్యూస్)**

మండలంలోని శనిగరం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఆయుష్మాన్ భవ ఆధ్వర్యంలో ఆరోగ్యమేళ నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు స్థానిక ఏఎన్ఎంలు జ్యోత్స్న, రమాదేవి పలు సూచనలు సలహాలు చేశారు. చలికాలంలో చిన్నపిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వైద్యుల సలహాలు పాటించాలన్నారు. గర్భిణీలు బాలింతలు నాణ్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. తద్వారా పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ లు గ్రామస్తులు పాల్గొన్నారు

## రఘునందన్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

**దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 11(అక్షరం న్యూస్)**

దౌల్తాబాద్. మండలం కేంద్రంలోని ఈరోజు ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి అయిన గౌరవనీయులు మాధవనేని రఘునందన్ రావు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగినది ఎవరిని అడిగినా ఒకటే నినాదం ప్రశ్నించే గొంతుక రఘుఅన్ననే మాకు కావాలి వారిని మేము భారీ మెజార్టీ లక్ష్యంగా గెలిపించి దుబ్బాక నియోజకవర్గం గౌరవాన్ని కాపాడుకుంటా నరేంద్ర మోడీ జైహింద్ జై భారత్ కమలం పువ్వుగుర్తుకు ఓటేద్దాం మాధవనేని రఘునందన్ రావు గెలిపించుకుందాం ఈ కార్యక్రమంలోగణేష్, కురుమ గణేష్,సత్తయ్య,నరేష్, సతీష్, ప్రవీవ్, నరేష్, రాజు,



# మార్పు కావాలి-కాంగ్రెస్ రావాలి

## కేసీఆర్ తిన్న లక్ష కోట్లు కక్కిస్తాం-టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి





**వెల్గటూర్/ధర్మపురి/జగిత్యాల/అక్షరం న్యూస్:-**
తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి,మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ,మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు , కోరుట్ల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ,వివేక్ వెంకట స్వామి,పార్లమెంట్ అబ్జర్వర్ మోహన్ జోషి ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మద్దతుగా ధర్మపురి పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారు కొలువుదీరిన ధర్మపురికి రావడం చాలా సంతోషంగా ఉందని,2009 నుండి ఇప్పటి వరకు ధర్మపురి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురికి చేసిందేమీ లేదు,2018 ఎన్నికల్లో లక్ష్మణ్ కుమార్ గెలిచినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్రపన్ని కావాలని ఓడగొట్టాడని,కేసీఆర్ పండించిన పంటను 4250 రూపాయలకు కావేరి సీడ్స్ కు అమ్ముకుంటున్నాడు కేసీఆర్ పండించిన పంటలో ఏమైనా బంగారం ఉందా రైతులు పండించిన ధాన్యంలో మట్టి ఉందా రైతులకు ఒక న్యాయం కేసీఆర్ కు ఒక న్యాయమా 20 సంవత్సరాల నుండి దళిత కుటుంబంలో పుట్టిన అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ మీ కష్టంలో ఉంటున్నాడు,బి ఆర్ ఎస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూమి ఇచ్చాడా,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చాడా,రుణమాఫీ ఇప్పటి వరకు కాలేదు,పేదలకు ఏమైనా మంచి జరిగిందంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే జరిగింది,10 సంవత్సరాలు అయిన పక్కనే గోదావరి పారుతున్న మీ తాగు నీటి సమస్య,సాగు నీటి సమస్య తీరలేదు,సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబం పాల్పడింది, రెండు అంతస్తులు కట్టుకుంటే పునాది గట్టిగా చేసుకుంటాం,ఈ రోజు ఇసుక మీద కట్టి పునాదులు తీయకుండా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టావు,చంద్రశేఖర్ రావు చేసిన మోసం దోపిడీ కక్కించలన్న కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి,డిసెంబర్ 9వ తారీకు నాడు 4వేల రూ.ఎలు పెంచన్ ఇస్తాం,రైతులకు 2లక్షల రునమాపి కావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలువాలి,తెలంగాణ లో మార్పు కావాలి అంటే కాంగ్రెస్ రావాలి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే 2 లక్షల రుణమాఫీ,500కే సిలిడర్,ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు,పెంచన్ 4 వేలకు పెంపు,వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తామని,ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు..ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూధర్మపురి నియోజకవర్గం నుండి ఒక్క అవకాశం ఇవ్వాలని,మీలో ఒకరిగా ఉంటూ అనునిత్యం ధర్మపురి అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం : కిరణ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకుడు కిరణ్ అన్నారు. శనివారం మణికొండ క్వార్టర్స్ లో ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధే నేటికీ ఉందని తెలిపారు. బీఆర్ ఎస్ చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. మణికొండ క్వార్టర్స్ కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీ స్కీముల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రవీణ్, అఖిల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్సింగిలో బీజేపీకి భారీ మెజారిటీ : కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీలో బీజేపీకి భారీ మెజారిటీని కల్పిస్తామని కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి అన్నారు. శనివారం గడపగడపకు బీజేపీ ప్రచారం నిర్వహించారు. నార్సింగి కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే అన్ని రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి రావాలని బంగారు తెలంగాణ బీజేపీ తోనే సాధ్యమని ఆదిత్య రెడ్డి అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకల గురించి ప్రజలు వివరించారు. ప్రచారంలో ప్రజల నుంచి మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు.
బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి : సాయిరెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని సాయి రెడ్డి అన్నారు. శనివారం మణికొండలో బీ ఆర్ ఎస్ పార్టీకి భారీ ఝలక్ తగిలింది. సాయిరెడ్డి బీఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## అభివృద్ధి పనులు చేపట్టానని, మధ్యలో ఆగిపోయిన పనులను గెలిచిన తర్వాత పూర్తి చేశాను.

రెండవసారి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా...

దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావ్...



**దుబ్బాక/సిద్ధిపేట్,నవంబర్ 11(అక్షరం న్యూస్)**
దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టానని, మధ్యలో ఆగిపోయిన పనులను గెలిచిన తర్వాత పూర్తి చేస్తానని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని పెద్దవండవెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దుబ్బాక అభివృద్ధి చేసింది మేమేనని చెప్పుకుంటున్న బి ఆర్ ఎస్ నేతలు రాను గెలవకు ముందు ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే దుబ్బాకలో నూతన బస్టాండ్, వంద పడకల ఆసుపత్రి ఎందుకు ప్రారంభించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందజేయలేదని ప్రశ్నించారు. రెండవసారి ప్రజలు తనకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని కోరారు. దుబ్బాకను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి శాయ శక్తుల కృషి చేస్తాననిఆయన తెలిపారు. అనంతరం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు కృష్ణమ్మ గారి సుభాష్ రెడ్డి, గ్రామ ఎంపీటీసీ పరికి రవి, శక్తి కేంద్రం ఇంచార్జ్ నిమ్మ సంజీవరెడ్డి, బూత్ అధ్యక్షులు 59 చిన్ని మల్లారెడ్డి, 60 గూడ సంతోష్ రెడ్డి, 61 గంట కనకయ్య గ్రామ బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి గణేష్, సనాతన చంద్రమౌళి, బిర్లా స్వామి బీర్ల రాజు, శ్రీశైలం, పంజ రామచంద్రం, పంజా సత్యం సుబ్బాగారి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా...హుస్నాబాద్ లో సతీషన్నదే గెలుపు

అధికారంలో ఉన్నప్పుడు ఏం వెలగబెట్టారు?

హుస్నాబాద్ రాజకీయాలను కలుషితం చేస్తున్న పొన్నం

పొన్నంపై రాజ్యలక్ష్మి ఫైర్



హుస్నాబాద్/సిద్దిపేట,నవంబర్ 11(అక్షరం న్యూస్) అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ హుస్నాబాద్ గురించి మాట్లాడని మాజీ ఎంపీ, కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఎన్నికల వేళ మొసలి కన్నీరు కారుస్తున్నారని బీ ఆర్ ఎస్ మహిళా నేత, నేషనల్ లేబర్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ సభ్యురాలు రాజ్యలక్ష్మి విమర్శించారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పొన్నం పై నిప్పులు చెరిగారు. హుస్నాబాద్ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై విమర్శలు చేసే నైతిక అర్హత పొన్నం కు లేవని, కరీంనగర్ నుండి పారిపోయి హుస్నాబాద్ కు పొన్నం వచ్చారని, ఇక్కడి నుండి ఎన్నికల తర్వాత బిస్తరు సర్దుకుని అయన కరీంనగర్ కు పలాయనం చిత్తగించడం ఖాయమని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పాలనలో గౌరవెల్లి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని, ఎల్లమ్మ చెరువు ను, గండి మహాసముద్రం, శనిగరం ప్రాజెక్టును, సింగరాయ ప్రాజెక్టును ను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు కరెంటు పోతుందో తెలిసేది కాదని, తాగునీటి కోసం ప్రజలు, సాగునీటి కోసం రైతులు అల్లాడిన విషయం వాస్తవం కదా? అని ఆమె ప్రశ్నించారు. నేడు హుస్నాబాద్ నియోజకవర్గం గోదావరి జలాలతో సస్యశ్యామలం అయిన విషయాన్ని పొన్నం జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. విద్య, వైద్య, మౌలిక సదుపాయాల విషయంలో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యేదన్నారు.

**దేనికి చార్జిషీట్?**

దేశంలోనే సతీష్ కుమార్ లాంటి ఎమ్మెల్యే లేరని, అయన నీతి, నిజాయితీకి మారుపేరని, ప్రజలతో మమేకమై పనిచేశారని బీ ఆర్ ఎస్ మహిళానేత దండుగుల రాజ్యలక్ష్మి అన్నారు. స్కాముల పార్టీ అయిన కాంగ్రెస్ లో ఉన్న పొన్నం ప్రభాకర్ సతీష్ కుమార్ పై ఛార్జి షీట్ పేరుతొ కరపత్రం ముద్రించడం అయన దివాలాకోరు రాజకీయాలకు నిదర్శనం అని మండిపడ్డారు. వెంటనే పొన్నం ఈ విషయమై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. మీ పార్టీ నేతల్లా... సతీష్ కుమార్ కుంభకోణాలు చేసి కోట్లకు కోట్లు దిగమింగారా? లేక నేరం చేసారా? ఎందుకు చార్జిషీట్ అని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఛార్జి షీట్ వేసి పదేళ్లు అధికారానికి దూరంగా ఉంచినా వారికి బుద్ధి రావడం లేదని, జ్ఞానోదయం కావడం లేదన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఏం చేసారో.. ఏం చేస్తారో.. చెప్పి ఓట్లు అడగాలని, కానీ మచ్చలేని నాయకునిపై చార్జిషీట్ పేరుతో కరపత్రాలు ముద్రించడం.. వారి వికృత రాజకీయ క్రీడకు పరాకాష్ట అని అన్నారు. ప్రజలు పొన్నం తీరును గమనిస్తున్నారని, నిన్నటి వరకు హుస్నాబాద్ ప్రశాంతంగా ఉండేదని, పొన్నం హుస్నాబాద్ రాజకీయాలను కలుషితం చేస్తున్నారని, అయన ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని ఆమె హితవు పలికారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి...

అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు...

జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా....



**దుబ్బాక/సిద్దిపేట, నవంబర్ 11(అక్షరం న్యూస్)**
జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా, ఐపీఎస్ దుబ్బాక పోలీస్ స్టేషన్, లచ్చపేట ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, చెల్లాపూర్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాన్ని, దుబ్బాక పోలీస్ నోడల్ అధికారి చంద్రశేఖర్, దుబ్బాక సీఐ కృష్ణ తో కలసి సందర్శించారు. జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా, ఐపీఎస్ మాట్లాడుతూ... లచ్చపేట ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. మరియు స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. చెల్లాపూర్ క్రిటికల్ పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని 24%శ%7 విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి వాహనాన్ని క్షున్యంగా తనిఖీ చేయాలని, తనిఖీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. వచ్చిపోయే వాహనాలను పరిశీలిస్తూ తనిఖీలు చేయాలని తెలిపారు. రాత్రి సమయాల్లో తనిఖీ చేసేటప్పుడు టార్చ్ లైట్ తప్పక ఉపయోగించాలని తెలిపారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక. నాలుగు నియోజకవర్గాలలో ఎక్కడైనా ఎన్నికలను ప్రభావితం చేసే ఏ అంశమైన ప్రజల దృష్టికి వస్తే నా మొబైల్ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. సోషల్ మీడియా లేదా మరే ఇతర సామాజిక మాధ్యమంలో నైనా ప్రచారమయ్యే అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు, ఎవరైనా ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ.. చెక్ పోస్ట్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఏ చిన్న సమాచారం అడిగిన సత్వరమే స్పందించే విధంగా పూర్తి సమాచారంతో ఉండాలని అన్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ తమవంతు పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం చూపరాదని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్ఐ గంగరాజు, ఆర్ఎస్ఐ సాయి ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలవబోతున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు రుణపడి ఉండాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలు చేయడం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి షాపూర్ చేక్కల ఎల్లయ్య ముదిరాజ్, షాపూర్ సర్పంచ్ చెక్కల శేకర్ ముదిరాజ్, మణికొండ కౌన్సిలర్ లావణ్య నరేష్, మణికొండ మాజీ సర్పంచ్ యలాల నరేష్, షాపూర్ ఉప సర్పంచ్ బొడ్డం మల్లమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్స్ ప్రమోద్ పటేల్, జిల్లా నర్సింహ, శంకరయ్య, సాయి రెడ్డి, సుల్తాన్ పల్లీ ఎంపిటిసి యటకారి సంగీత సిద్దేశ్వర, సుల్తాన్ పల్లీ మాజీ సర్పంచ్ సిద్దేశ్వర, నర్కుడ ఎంపిటిసి గౌతమి అశోక్, గండిగూడ వార్డు మెంబర్ మండది శ్రీనివాస్ గౌడ్, మణికొండ బిజేపీ నాయకులు పూర్ణ చంద్ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ అరవింద్ కుమార్, జంగయ్య, గణేష్ కుమార్, విఠల్ ముదిరాజ్, మహేష్ బాబు, 7 వ వార్డు సభ్యులు షాపూర్, సురేష్ నాయక్, ఉప సర్పంచ్ షాపూర్ తండా, గోపాల్ నాయక్ మాజీ ఎంపీటీసీ, ఇస్రా నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న తోకల శ్రీనివాస్‌రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్, బద్వేల్ రైల్వే స్టేషన్, అప్కో కాలనీలో ఇంటింటి ప్రచారం చేసి బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేశారు. ఈ సందర్బంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో కబ్జాలు, నీతి నియమాలు లేని సిద్ధాంతాలను కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. బీజేపీ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కోహెడలో ఫ్యాక్స్ చైర్మన్



కోహెడ/సిద్దిపేట,నవంబర్(అక్షరం న్యూస్) కోహెడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ కు మద్దతుగా ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమంతా బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి కారు గుర్తు పై ఓటు వేసి హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని మరింత అభివృద్ధి సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో బీజేపీకి భారీ మెజారిటీ

### :మహేష్ యాదవ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రగనర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ గెలుపు ఖాయమని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు మహేష్ యాదవ్ అన్నారు. శనివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బీజేపీ పార్టీ ప్రచారాన్ని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మార్పు కావాలంటే యువత కదిలి రావాలి అన్నారు. ఎదిరించేవాడు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అవుతుందన్నారు. ప్రజల నుంచి బీజేపీ పార్టీకి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ మహాలింగం గౌడ్, జనరల్ సెక్రెటరీ గోపాలకృష్ణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, నీరుడు పవన్ సాయి, చరణ్, సందీప్ యాదవ్, హర్షవర్ధన్, సాయినాథ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## రేవంత్.. బీసీలకు సీట్లేవి?



**హైదరాబాద్, నవంబర్ 11(అక్షరం న్యూస్):**
'బీసీలకు బీఆర్ఎస్ కన్నా ఎక్కువ సీట్లే ఇస్తాం తప్ప తక్కువ ఇవ్వం' అంటూ ధాంబికాలు పలికిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ ఆఖరికి తుస్సుమనిపించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీసీలకు 23 స్థానాల్లో టికెట్లు ఇవ్వగా కాంగ్రెస్ అంతకంటే ఒకటి తక్కువే ఇచ్చింది. నారాయణఖేడ్‌లో బీసీ బిడ్డ సురేశ్‌షెట్కార్‌కు ఇచ్చిన టికెట్‌ను ఆఖరి క్షణంలో రద్దు చేసి దానిని సంజీవరెడ్డికి కట్టబెట్టింది. బీసీలకు కేటాయించిన 22 సీట్లలో సగం సీట్లు ఓడిపోయేవేనని ఆ పార్టీ బీసీ నేతలే పెదవివిరుస్తున్నారు. బీసీలకు టికెట్లు ఇవ్వలేదనే అపవాదు రాకుండా ఉండేందుకు ఆ సీట్లను కట్టబెట్టారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

బీసీల డిమాండ్ బేఖాతర్
ఈ ఎన్నికల్లో తమకు పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు టికెట్ల చొప్పున కనీసం 34 సీట్లు కేటాయించాలని పార్టీలోని బీసీ నేతలు డిమాండ్ చేశారు. ఇందుకోసం బీసీ సీనియర్ నేతలు వీహెచ్, మధుయాష్కీ, పొన్నం ప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్య, కత్తి వెంకటస్వామి వంటి వారు అధిష్ఠానంపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. కానీ వారి కోరికను అధిష్ఠానం పట్టించుకోకపోగా, ఢిల్లీ వెళ్లిన బీసీ నేతలను తీవ్రంగా అవమానించింది.

## సోషల్ మీడియాతో జాగ్రత్త

**యువతులు, మహిళలు అప్రమత్తంగా ఉండండి**
**అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించొద్దు**
**వీడియోకాల్స్‌కు దూరంగా ఉండండి**
**బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌పై ఫిర్యాదు చేయండి**
**నగర పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యా**
**సంప్రదించాల్సిన నంబర్లు 9490616555, 8712660001**




**హైదరాబాద్, నవంబర్ 11(అక్షరం న్యూస్):**
సోషల్ మీడియాతో యువతులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తులతో వీడియోకాల్ అస్సలు మాట్లాడవద్దని నగర పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యా సూచించారు. శనివారం నగర పోలీసు కమిషనరేట్‌లో సీపీ మాట్లాడుతూ ఇటీవల ఇద్దరు బాలికలను ఇద్దరు మైనర్లు సోషల్ మీడియా ద్వారా పరిచయం చేసుకుని స్నేహం ముసుగులో వారితో వీడియో చాట్ చేశారని, ఆ సమయంలో వీడియోకాల్స్ ద్వారా వీడియో రికార్డ్ చేసినట్లు తెలిపారు.
అనంతరం ఆ వీడియోలను నగ్నంగా మార్ఫింగ్ చేసి బాలికలను బ్లాక్‌మెయిల్ చేసి, బెదిరింపులకు పాల్పడి వారిపై లైంగికదాడి చేశారని వెల్లడించారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల నుంచి బెదిరింపులు వచ్చినవెంటనే బాధిత మైనర్ బాలికలు వారి కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు లేదా పోలీసులకు సమాచారం ఇచ్చినా విషయం బయటకు తెలియకుండా నిందితుల ఆటకట్టించేవారమని, జరగరాని నష్టం జరిగిపోయిన తరువాత వారి నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు.

## గజ్వేల్ టాప్

**నామినేషన్లు సమాప్తం**
**గజ్వేల్‌లో అత్యధికంగా 154,**
**దుబ్బాకలో అత్యల్పంగా 38**
**ఈనెల 13న పరిశీలన**
**15 వరకు ఉపసంహరణకు గడువు**
**చివరి రోజు అధికంగా దాఖలు**

అసెంబ్లీ ఎన్నికల కోసం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. జిల్లాలోని దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో మొత్తం 224 మంది అభ్యర్థులు.. 320 నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు కావడం విశేషం. సోమవారం నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. బరిలో నుంచి తప్పుకోవాలనుకుంటున్న వారికి ఈనెల 15 వరకు ఉపసంహరణ గడువు ఉంది. అదే రోజు అభ్యర్థుల తుది జాబితా వెల్లడి కానున్నది. ఆ తర్వాత ప్రచారం మరింత ఊపందుకోనున్నది.
సిద్దిపేట అర్బన్, నవంబర్ 11
సిద్దిపేట అర్బన్, నవంబర్ 11: అసెంబ్లీ ఎన్నికల కోసం జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసింది. జిల్లాలోని దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో మొత్తం 320 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 3వ తేదీన నోటిఫికేషన్ రావడంతో అదేరోజు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. 3వ తేదీ నుంచి 10 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన ఉండగా, 15వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. మొదటి రోజు కేవలం 3 నామినేషన్లు మాత్రమే దాఖలు కాగా, చివరి రోజు 152 దాఖలయ్యాయి. జిల్లాలో అత్యధికంగా గజ్వేల్ నియోజకవర్గంలో 154 నామినేషన్లు దాఖలు కాగా, అత్యల్పంగా దుబ్బాక నియోజకవర్గంలో 38 దాఖలయ్యాయి. సిద్దిపేట నియోజకవర్గంలో 76, హుస్నాబాద్‌లో 52 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.
224 మంది అభ్యర్థులు.. 320 నామినేషన్లు..
మొదటి రోజు గజ్వేల్ నియోజకవర్గంలో ఇద్దరు అభ్యర్థులు మూడు నామినేషన్లు దాఖలు చేయగా.. రెండో రోజు శనివారం హుస్నాబాద్‌లో ఒక అభ్యర్థి ఒకటి, సిద్దిపేటలో ఇద్దరు అభ్యర్థులు రెండు, దుబ్బాకలో ముగ్గురు అభ్యర్థులు 3 నామినేషన్లతో మొత్తం 6 దాఖలు చేశారు. మూడోరోజు సోమవారం హుస్నాబాద్‌లో ముగ్గురు అభ్యర్థులు 3, సిద్దిపేటలో ఇద్దరు అభ్యర్థులు 2, దుబ్బాకలో ముగ్గురు 3, గజ్వేల్‌లో ఒక్కరు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా.. మొత్తం 9 నామినేషన్లు దాఖలయ్యాయి. నాలుగో రోజు మంగళవారం సిద్దిపేటలో 5గురు అభ్యర్థులు 5, దుబ్బాకలో నలుగురు 4, గజ్వేల్‌లో ఆరుగురు అభ్యర్థులు 7 నామినేషన్లు దాఖలు చేయగా, మొత్తం 16 నామినేషన్లు దాఖలయ్యాయి. ఐదో రోజు బుధవారం హుస్నాబాద్‌లో ఆరుగురు అభ్యర్థులు 9, సిద్దిపేటలో 12 మంది 12, దుబ్బాకలో ఐదు మంది 5, గజ్వేల్‌లో 25 మంది 27 నామినేషన్లు మొత్తం 53 దాఖలు చేశారు. ఆరో రోజు గురువారం హుస్నాబాద్‌లో ఆరు మంది 6, సిద్దిపేటలో 17 మంది 20, దుబ్బాకలో ఐదు మంది 7, గజ్వేల్‌లో 43మంది 48 నామినేషన్లు దాఖలు చేయగా, మొత్తం 81దాఖలయ్యాయి. చివరి రోజు దుబ్బాకలో 14 మంది అభ్యర్థులు 16, హుస్నాబాద్‌లో 27 మంది అభ్యర్థులు 33, సిద్దిపేటలో 32 మంది అభ్యర్థులు 35, గజ్వేల్‌లో 68 మంది 68 నామినేషన్లు దాఖలు చేయగా.. మొత్తంగా చివరి రోజు 152 దాఖలయ్యాయి. సిద్దిపేట నియోజకవర్గంలో 39 మంది అభ్యర్థులు 76 నామినేషన్లు, గజ్వేల్ నియోజకవర్గంలో 127 మంది అభ్యర్థులు 152 నామినేషన్లు, హుస్నాబాద్‌లో 36 మంది అభ్యర్థులు 49 నామినేషన్లు, దుబ్బాకలో 22 మంది అభ్యర్థులు 38 నామినేషన్లు దాఖలు చేయగా, మొత్తం నాలుగు నియోజకవర్గాల్లో 320 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.

# గులాబీ సేనకు..నీరాజనం..

**భారీ మెజార్టే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు**
**పల్లెలు, పట్టణాలను చుట్టేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు**
**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆశీర్వదించాలని విన్నపం**
**బీఆర్ఎస్‌కు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్న సబ్బండ వర్ణాలు**



చేవెళ్ల రూరల్, నవంబర్ 11 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం చీకటి అవుతుందని, మళ్లీ పాతరోజులే వస్తాయని చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. శనివారం ఉదయం 8 గంటలకు చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో సర్పంచ్ విజయలక్ష్మీనర్సింహులు, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి చేసిన అభివృద్ధి, సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని బస్తేపూర్‌లో సర్పంచ్ నర్సింహులు, మీర్జాగూడ సర్పంచ్ భీమయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ సమన్యాయం చేసిందన్నారు.

సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు ప్రజలకు కనీస అవసరాలను తీర్చే పరిస్థితి కూడా ఆలోచించలేదని, అలాంటి పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మొద్దని, తెలంగాణలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, వ్యవసాయ మారెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, ఆలూర్ ఎంపీటీసీ యాదమ్మపోచయ్య, ఆలూర్ ఉప సర్పంచ్ కసిరె వెంకటేశ్, నాయకులు మాణిక్యరెడ్డి, రాములు, శివారెడ్డి, శివనీల చింటు, శేఖర్, రవీందర్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, రామాగౌడ్, నాగార్జురెడ్డి పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : మరింత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యాదయ్యను మరోసారి గెలిపించాలని చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ నత్తి కృష్ణా రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. చేవెళ్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు హ్యాట్రిక్ విజయం అందించి అభివృద్ధికి బాటలు వేద్దామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కొత్తూరు మున్సిపాలిటీలో నూతన కార్యాలయం ఏర్పాటు చేసుకొని సుపరిపాలనకు పునాది వేశామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదారం నర్సింహాగౌడ్, సోమ్లానాయక్, జె. శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు గోవింద్‌రెడ్డి, బండి కృష్ణ, బాలరాజు, విష్ణుమూర్తి, జె. శివ, బండి శ్రవణ్, రాజుయాదవ్, రవియాదవ్, గణేశ్‌యాదవ్, కుమార్, శ్రీను పాల్గొన్నారు.

మొయినాబాద్ : కుల,మతాల మధ్య చిచ్చు పెట్టే కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే కొంప ముంచుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి మహేందర్‌రెడ్డి అన్నారు. క్లస్టర్-4 ఇన్‌చార్జి ఎంఏ రవూఫ్, క్లస్టర్ - 1 ఇన్‌చార్జి జయవంత్ ఆధ్వర్యంలో వెంకటాపూర్, మేడిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కాలె యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ మనోజ్‌కుమార్, మేడిపల్లి ఎంపీటీసీ అంజయ్య, చిన్నమంగళారం ఎంపీటీసీ మల్లేశ్, మాజీ సర్పంచ్‌లు సుధాకర్‌యాదవ్, శ్రీహరియాదవ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ బిలాల్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్, ప్రధానకార్యదర్శి నర్సింహాగౌడ్, బీఆర్ఎస్ లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సుభాష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
షాబాద్ : షాబాద్ మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా జరుగుతుంది. శనివారం మండలంలోని బోడంపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్యకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%¥%బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్, చేవెళ్ల ఎమ్మెల్యేగా కాలె యాదయ్య భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో బోడంపహాడ్ సర్పంచ్ గంగాపురం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ గూడూరు సరళ, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కారు చెన్నయ్య, పార్టీ నాయకులు రాంచంద్రారెడ్డి, యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కోటా లక్ష్మి, యూత్ కార్యదర్శి నరేశ్, ఇనాయత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
నందిగామ, నవంబర్ 11 : బీఆర్ఎస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. నందిగామ మండలం రంగాపూర్, చాకలిగుట్టతండా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజలలో ఆదరణ లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులను ప్రలోభ పెట్టేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఆ ప్రయత్నాలను కార్యకర్తలు ఎక్కడికక్కడ తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్‌లు రమేశ్‌గౌడ్, రాజూనాయక్, గోవిందు అశోక్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు హనుమాంత్‌రావు, తోట భాస్కర్, గబ్రు చౌహాన్, గణేశ్, చంద్రశేఖర్, కిషన్‌నాయక్, విజయ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే నల్లగొండ అభివృద్ధి

**రూ.వందల కోట్లతో పట్టణాన్ని మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే**
**కోమటిరెడ్డి ఎన్నికల టూరిస్టు నాయకుడు.. ఏడాది పొడవునా ఇక్కడ ఉండేది నేను**
**డబ్బు సంచుల కోసం పార్టీ మారిన వారికి బుద్ధి చెప్పాలి**
**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**



నల్లగొండ, నవంబర్ 11 : మరోసారి అవకాశం ఇవ్వండి..ఆశీర్వదించి అసెంబ్లీ పంపండి.. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. ఆపదొస్తే ఆదుకుంటా, నల్లగొండను మరింత అభివృద్ధి చేస్తానని నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 33, 47వ వార్డుల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20 ఏండ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న నల్లగొండను బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో చేస్తున్న అభివృద్ధి కారణంగా పట్టణం పది కిలో మీటర్ల వరకు విస్తరించిందన్నారు. నల్లగొండకు టూరిస్ట్ పర్యాటకుడి లాగా ఏడాదికోసారి వచ్చే వెళ్లే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వాళ్లు కావాలా లేదా ఏడాది పొడవునా ఇక్కడే ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే నాయకుడు కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారురు.

ప్రధానంగా వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ వార్డులో ప్రజలు పెద్ద సంఖ్యలో కంచర్లకు బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు తిలక దిద్ది విజయం బీఆర్ఎస్‌దే అన్న అని కంచర్లకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో రూ.1,400 కోట్లు వెచ్చించి పది కిలోమీటర్ల మేరకు ఈ పట్టణాన్ని విస్తరిస్తుంటే దీన్ని పట్టించుకోకుండా మున్సిపల్ వైస్ చైర్మన్‌తో పాటు కొందరు కౌన్సిలర్లు డబ్బు సం చుల కోసం పార్టీ మారినట్లు విమర్శించారు. అబ్బగోని రమేశ్ అవినీతికి కేరాఫ్ అని వార్డు అభివృద్ధిని గురించి పట్టించుకోలేదన్నారు.
అలాంటి నాయకులకు తగిన బుద్ధి చెప్పాలంటే ఈ ఎన్నికల్లో నల్లగొండలో బీఆర్ఎస్ జెండా ఎగురాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చకిలం అనిల్ కుమార్ మాట్లాడుతూ నల్లగొండలో ఎప్పుడూ లేనంత విధంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో చేసినందున తనకు మరో అవకాశం ఇవ్వాల్సి ఉందన్నారు.

నల్లగొండలో ఐటీ హబ్‌తో ఇతర ప్రాంతాలకు పోకుండా ఇక్కడే తల్లి దం డ్రుల వద్ద ఉండి ఉద్యోగం చేసుకునే విధంగా నిర్మించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కినట్లు తెలిపారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కు టుంబంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ, అభివృద్ధి ఫలాలు పొందినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ బీఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించి నేడు కాంగ్రెస్‌లో చేరినందున ఆయనకు ఈ ఎన్నికల్లో తగిని గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి నీకు నచ్చలేదా..నీవు పార్టీ ఎందుకు మారావో చెప్పాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, సుంకరి మల్లేశ్ గౌడ్, మాలె శరణ్యారెడ్డి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, నవీన్ గౌడ్, పున్న గణేశ్, రామాలయం చైర్మన్ చకిలం వేణుగోపాల్ రావు, సంధ్యారాణి, డాక్టర్ చెరుకు సువాస్, సింగం లక్ష్మి, యాట జయప్రదారెడ్డి, చింతల యాదగిరి, రంజిత్, సింగారపు విజయ్, నాగరాజు పాల్గొన్నారు.

# నాడు ప్రత్యర్థులు.. నేడు ఫాలోవర్లు..

## బీఆర్ఎస్ అధినేతకు జై కొట్టిన హేమాహేమీలు

'యుద్ధంలో గెలవడం అంటే శత్రువును చంపడం కాదు.. శత్రువును ఓడించడం' జల్సా సినిమాలోని ఫేమస్ డైలాగ్ ఇది. రాజకీయాల్లో అపర చాణక్యుడు కేసీఆర్ కూడా సరిగ్గా ఇదే సూత్రాన్ని పాటిస్తారు. 'ప్రజా క్షేత్రంలో యుద్ధం అంటే ప్రత్యర్థులను ఓడించడం కాదు.. మనం గెలవడం.. ప్రత్యర్థుల మనసులను గెలవడం' అంటారాయన. దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కేసీఆర్ ఎందరో హేమాహేమీలను మట్టికరిపించారు.. మరెందరినో తనతో కలుపుకొన్నారు.. నాడు తనతో పాటు ఉద్యమంలో నడిచేలా చేశారు.. నేడు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములయ్యేలా చేస్తున్నారు.
ర్థులు సైతం ఆయనకు జై కొట్టాల్సిందే. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్‌పై పోటీ చేసిన వారిలో ఎనిమిది మంది మహామహులు ఆ తర్వాత కేసీఆర్‌తో కలిసిపోయారు. కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీలో చేరి తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో తమవంతు పాత్ర పోషిస్తున్నారు. వారేమి ఆశామాషీ వ్యక్తులు కాదు. రాజకీయాల్లో అందరూ తమదైన ముద్ర వేసినవారే. 1983లో సిద్దిపేట బీజేపీ అభ్యర్థిగా కేసీఆర్‌పై పోటీ చేసిన నిమ్మ నర్సింహారెడ్డి నుంచి మొదలుకొని 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన వంటేరు ప్రతాప్‌రెడ్డి వరకు అందరూ కేసీఆర్‌తో కలిసి నడుస్తున్నారు.

నిమ్మ నర్సింహారెడ్డి
%1983లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా నిమ్మ నర్సింహారెడ్డి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కేసీఆర్.. కాంగ్రెస్ అభ్యర్థి, తన రాజకీయ గురువు అనంతుల మదన్‌మోహన్ చేతిలో స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. అనంతర కాలంలో తెలంగాణ సాధన కోసం నిమ్మ నర్సింహారెడ్డి సైతం కేసీఆర్ వెంట నడిచారు. టీఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకున్నప్పుడు కేసీఆర్‌తో పాటు ఉన్న కొద్దిమంది మిత్రులు, మేధావుల్లో నిమ్మ నర్సింహారెడ్డి కూడా ఒకరు.

మారెడ్డి శ్రీనివాసరెడ్డి
తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ టీడీపీ సభ్యత్వానికి, శాసనసభకు, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేశారు. దీంతో 2001లో సిద్దిపేట ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి శ్రీనివాసరెడ్డిపై ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కేసీఆర్ ఘన విజయం సాధించారు. ఆ తర్వాత కొద్దికాలానికే మారెడ్డి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ (టీఆర్ఎస్)లో చేరారు.

జిల్లా శ్రీనివాస్
టీఆర్ఎస్‌ను స్థాపించిన తర్వాత 2004లో సిద్దిపేట నుంచి కేసీఆర్ పోటీ చేయగా.. టీడీపీ అభ్యర్థిగా జిల్లా శ్రీనివాస్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ 44,668 భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆ తర్వాత జిల్లా శ్రీనివాస్ టీఆర్ఎస్‌లో చేరారు.

ఎం స్వామిచరణ్
1999లో సిద్దిపేట నుంచి కాంగ్రెస్ తరఫున ఎం స్వామిచరణ్ పోటీ చేశారు. ఆయనపై కేసీఆర్ 27,555 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మలిదశ ఉద్యమం మొదలయ్యాక టీఆర్ఎస్‌లో చేరారు.

ఎల్ రమణ
2006లో టీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేయగా కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కేసీఆర్‌పై టీడీపీ అభ్యర్థిగా సీనియర్ నేత ఎల్ రమణ బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 2,10,582 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించారు. 2021లో బీఆర్ఎస్‌లో చేరిన ఎల్ రమణకు కేసీఆర్ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు.

వంటేరు ప్రతాప్ రెడ్డి
2014, 2018లోనూ గజ్వేల్‌లో కేసీఆర్‌పై పోటీ చేసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి 2019లో టీఆర్ఎస్‌లో చేరారు. ప్రతాప్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా కేసీఆర్ నియమించారు.

చాగన్ల నరేంద్రనాథ్
2014లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కేసీఆర్‌పై బీజేపీ తరఫున చాగన్ల నరేంద్రనాథ్ బరిలో నిలిచారు.. ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అనంతరం టీఆర్ఎస్‌లో చేరారు.



## పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం...



బచ్చన్నపేట/నవంబర్11/అక్షరం న్యూస్:
జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని కేసిరెడ్డి పల్లి దివ్యాంగుల సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు బైరగోని సంతోష్ కుమార్ గౌడ్ అన్నారు. బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లిలో పల్లా గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలంతా బీఆర్ఎస్‌కు అండగా ఉన్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ హయాంలో దివ్యాంగులకు మంచిరోజులు వచ్చాయన్నారు. రూ. 3,016 నుంచి రూ. 4,016 వరకు పింఛన్ పెంచిన ఘనత ఆయనదే అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం గ్రామశాఖ ఉపాధ్యక్షుడు వద్దుల అంబాదాస్, దామెర కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి విజయాన్నికాంక్షిస్తూ సిపిఐ కాంగ్రెస్ పార్టీలు ప్రచారం....



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 11 అక్షరం న్యూస్:/ గూడూరు పాడు గ్రామంలో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయ సుధాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ను గద్దె దించే సమయం ఆసన్నమైందని అన్నారు. గ్రామంలో ఇంటింటి తిరిగి చేతి గుర్తుపై ఓటు వేసి శ్రీనివాస్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ఉపేందర్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మారుతి రామారావు సిపిఐ గ్రామ నాయకులుకార్యకర్తలు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## తుల ఉమను కలిసిన బి ఆర్ ఎస్ నేతలు

**- రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం..?**



రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్ 11 (అక్షరం న్యూస్):
వేములవాడ బిజెపి టికెట్ ఆశించి భంగపడ్డ తుల ఉమను జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహా రావు, దరువు ఎల్లన్న తదితరులు శనివారం రాత్రి కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఫోన్ ద్వారా తుల ఉమతో మాట్లాడి పార్టీలోకి తిరిగి రావాల్సిందిగా కోరారు. రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం..

## కందాల గెలుపు కోసం కుమార్తె ప్రచారం



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 11 అక్షరం న్యూస్ :/
పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి గెలుపు కోసం కుమార్తె దీప్తి రెడ్డి రూరల్ మండలంలో వెంకటగిరి, కోట నారాయణపురం, తనగంపాడు గుండాల తండా గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి కందాల ఉపేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. పాలేరు నియోజకవర్గంలో కందాల ఉపేందర్ రెడ్డి తన సొంత నిధులతో చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రజలందరూ తప్పకుండా కారు గుర్తుపై ఓటు వేసి కందాలు ఉపేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలోమహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పువ్వాడ ఇంటింటి ప్రచారం...



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 11 అక్షరం న్యూస్ :/
ఖమ్మం నగరంలో ఐదో డివిజన్, లో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి అజయ్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు వివరించారు. టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత 10ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సల్వాది వెంకన్న డివిజన్ ప్రధాన కార్యదర్శి కోలేటి రాధాకృష్ణ పతంగి వెంకటేశ్వరరావు తొట్టి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి ఎన్నికల ప్రచారం......



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 11 అక్షరం న్యూస్ :/
కామంచికల్ గ్రామపంచాయతీ ముత్యాల గూడెం పాటి వారి గూడెం గ్రామాలలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. హస్తం గుర్తు పైన ఓటు వేసే శ్రీనివాస్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ అభ్యర్ధి పువ్వాడ.....



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 11 అక్షరం న్యూస్ :/
దీపావళి పండుగ ను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గారు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని అన్నారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంకా అందించాలని దీవించాలి అనికోరారు. ఇంటిల్లిపాది తగు జాగ్రత్తలు తీసుకుని పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజల పై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం : కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**

యువత మహిళ రైతు కూలీ అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యావత్ ప్రజల సంక్షేమానికి6 గ్యారంటీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి కస్తూరి నరేందర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పెద్దాపులి కిషన్, మాజీ సర్పంచ్ గండయ్య, ఉపేందర్ ముదిరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, స్వామి దాస్ , గణేష్, రామకృష్ణారెడ్డి, నరేందర్, కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శనిరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జడ్పిటిసి, సర్పంచ్

**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 11(అక్షరం న్యూస్)**

కోహెడ మండలం శనిగరం ఒడ్డెర కాలనీ, ముదిరాజ్ కాలనీ లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు కు ఓటు వేసి ఒడితల సతీష్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపియ్యాలని కోరుతూ జడ్పీటీసీ సభ్యులు నాగరాజు శ్యామల-మధుసూదన్రావు, సర్పంచ్ కర్ర జయశ్రీ-రవీందర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంపల్లి స్వప్న-శశిధర్ వార్డ్ సభ్యులు కడవ రాజు, గోంటి కనకయ్య,అకుల రవీందర్, ఆరిఫ్, నాయకులు అబ్దుల్ రహీమ్,కర్ర సురేందర్, కర్ర రమేష్ జడగల రాజేశం తిప్పరవేణి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## సార్ కారు సర్కారు అనే నినాదంతో జోరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్11/అక్షరం న్యూస్:-మండల పరిధిలో సార్ కారు సర్కారు అనే నినాదంతో జోరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు. అనంతరం శనివారం అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల ఈడిగోనిపల్లి గ్రామం మరియు అయిజ మండలంలో వివిధ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్న మన విజయుడు సార్ కారు సర్కారు అనే నినాదంతో కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. అయిజ మండల ఈడిగొనపల్లి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం రామన్నగూడెం లో నాయకుల ప్రచారం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 11 :
రఘునాథపల్లి మండలంలోని రామన్నగూడెంగ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,బూత్ కన్వీనర్ల ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ పాల్గొని గ్రామంలో ఉన్న సమస్యల మీద అవగాహన ఉన్న వ్యక్తి కడియం శ్రీహరి ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న విద్య, ఉద్యోగ, రైతాంగం, తనకు మాత్రమే అవగాహన ఉండడం వల్ల తనను గెలిపించుకోవాలి. అని వివరిస్తూ మన ముఖ్యమంత్రి కేసిఆర్ గత పదిసంవత్సరాలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కొత్తగా మేనీపేస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి ఓటర్లకు వివరిస్తూబి ఆర్ స్ అభ్యర్థి కడియం శ్రీహరిభారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. గ్రామ బూతు కన్వీనర్లు వెంపల భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జీలు వడ్లకొండ శివప్రసాద్, దైద ప్రభుదాసు, ఎండి యాకుబ్ వెంపల శ్రీనివాస్ రెడ్డి , గున్నాల సోమిరెడ్డి , పన్నాల రామ్ రెడ్డి, నందాల చంద్రయ్య రెడ్డి, కుంబాల శ్రీకాంత్, వెంపాల సత్యపాలు, వెంపల తిరుమలరెడ్డి, జోగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రచారంలో వృద్ధురాలి నిలదీత



హానుమకొండ/భీమదేవరపల్లి/ నవంబర్ 11 (అక్షరం న్యూస్) భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో శనివారం బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్ ప్రచారం నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారంలో గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు తన పింఛన్ తీసేసారని ఎమ్మెల్యేను నిలదీసింది. తనకు 50 ఎకరాల భూమిలేదని, తను భూస్వామిని కాదని, నిరుపేద రాలునని, తన పింఛన్ ను ఎందుకు తీసివేశారని ఎమ్మెల్యేను ప్రశ్నించింది. దీంతో స్థానిక నాయకులు చొరవ తీసుకొని వృద్ధురాలి తో మాట్లాడి పింఛన్ వచ్చే విధంగా చేస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది.

# 2018 కి ముందు నీ స్థానికత ఎక్కడా..

- మైక్ ఇస్తే రెండు నిమిషాలు మాట్లాడలేని గొప్ప చరిత్ర నీది...
- పాలేరు నియోజకవర్గం అంతటా దళిత బంధు ఇస్తాం అని మాయమాటలు చెబుతున్నారు....
- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి....

ఖమ్మం జిల్లా /ఖమ్మంరూరల్ / నవంబర్ 11 అక్షరం న్యూస్:/ హైదరాబాదులో సెటిలై బాగా డబ్బులు సంపాదించి సరిగ్గా ఎన్నికలకు 15 రోజులు ముందు వచ్చికాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి స్థానికులు, స్థానికేతరులు అని మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని సిపిఐ పార్టీ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు . మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ లో గల మాకాంప్లెక్స్ లో శనివారం సయ్యద్ సాదిఖ్ అలీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు తాను ఖమ్మం జిల్లా బిడ్డను ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయాలు చేశాను. చేస్తున్నానన్నారు

అన్ని గ్రామాలు తనవేనని ప్రజలంతా నా కుటుంబ సభ్యులే అన్నారు. మైక్ ఇస్తే సరిగ్గా రెండు నిమిషాలు కూడా తన మనసులో మాట చెప్పలేని గొప్ప చరిత్ర ఉన్న వారంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు ఎమ్మెల్యేగా దీవిస్తే పాలేరులో ఇప్పుడు నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని



విమర్శించారు. అందులోనూ రూరల్ మండలంలో ఓ షాడో ఎమ్మెల్యే ఉన్నాడని, అతను చేసే దౌర్జన్యాలు , కబ్జాలు ఇతరత్రా పనులు అన్ని ఇన్ని కావన్నారు . ఐదేళు_గా జరిగిన అరాచకాలు అన్నిటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తగిన బుద్ధి చెప్పబోతున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సెక్యులర్ పార్టీకి ప్రజలంతా మద్దతు తెలపాలన్నారు. కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లుతారన్నారు. మీ మనసుల్లో ఉన్న శీనన్నగా వచ్చానని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం భగత్ వీడు తండా బీఆర్ఎస్ సర్పంచ్ , ఉప సర్పంచ్ , ఎంపిటిసి, 100 కుటుంబాలు పొంగులేటి సమక్షంలో చేరాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మద్ది మల్లారెడ్డి , వెంకటరెడ్డి , వెంపటి రవి,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ , సిపిఐ నాయకులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , చెరుకుపల్లి భాస్కర్, దండి రంగారావు , వెంపటి సురేందర్ ,వెన్నం భాస్కర్ , ముత్తగూడెం సిపిఐ ఎంపీటీసీ మహమ్మద్ జాస్మిన్ , యువజన సంఘం నాయకులు మామిళ్ళ వెంపటి రాము, ఉపేందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల విశ్వరూప మహాసభకు కదిలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 11 :

మాదిగల చిరకాలం ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా నేడు హైదరాబాదులో ఘనంగా నిర్వహిస్తున్న మాదిగ మరియు మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ విజయవంతం కొరకు రఘునాథపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆర్టీసీ బస్సులు మరియు ప్రైవేట్ వాహనాల్లో మండలంలోని అన్ని మాదిగ గూడాలనుండి మాదిగ ప్రజలు తరలి వెళ్లడం జరిగింది.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ కొయ్యడ మల్లేష్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు జేరిపోతుల సుధాకర్ మాదిగ, కొడిదేటి కుమార్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, మచ్చ అబ్బయ్య మాదిగ, సుంచు సురేందర్ మాదిగ, తాల్లపల్లి ఎల్లయ్య మాదిగ, చింత నరేష్ మాదిగ, కొడిదేటి శ్రీనివాస్ మాదిగ, ఉడుగుల నరసయ్య మాదిగ, కొయ్యడ బిక్షపతి మాదిగ, గడ్డం ఆనంద్ మాదిగ, కట్కూరి యాదగిరి మాదిగ, మంతపురి అనిల్ మాదిగ, ఎంగలి నగేష్, కన్నారపు మల్లేష్ మాదిగ, కోడిసెల సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు







# సింగరేణి సంస్థను దోచుకు తింటున్న కచర కేసీఆర్

- ఐఏఎస్ అధికారి సింగరేణి సీఎన్ఎండి 8 సంవత్సరాలు ఉండడమేంటి.
- సింగరేణి బొందల గడ్డ కాకుండా కుర్చీ చేసి కూర్చుంటా అన్న కెసిఆర్ ఎక్కడ.
- రామగుండంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 11/అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థను దివాలా తీస్తూ దోచుకుంటున్న కచర కేసీఆర్ను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో

బిఆర్ఎస్ ఓటమి ఖాయమని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్ ను గెలిపించాలని టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు.

నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లోరామగుండం నియోజకవర్గ అభ్యర్థిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చే కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ విజయోత్సవ యాత్ర లో భాగంగా శనివారం గోదావరిఖని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి ముందు శాంతి కపోతాలను ఎగురవేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని అవినీతి మాయంగా చేసిన సీఎం కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు దోచుకో తింటున్నారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలుగా కవిత కొనసాగుతూ సింగరేణి నిలువునా దోచుకు తింటున్నారని బొందలగడ్డగా మార్చారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు సీఎం కేసీఆర్ పాలనకు చమర గీతం పాడాలని ఈ ప్రాంత ఎమ్మెల్యే చందర్ నిరుద్యోగులను ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాల పేరుతో మోసం చేసి ఆత్మహత్యల కు కారణమైన పెద్ద దొంగ అని



అలాంటి దొంగలను కాపాడుతున్న కచరా కేసీఆర్ను దొంగను ఇంటికి పంపాల్సిన సమయం వచ్చిందన్నారు.మంచి పాలన కోరుకునే రాజ్ ఠాకూర్ ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో ప్రజలు కార్యకర్తలు గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న ఆరు గ్యారెంటీ లైన గ్యాస్ సిలిండర్ 500 కే రేషన్ కార్డు కలిగిన మహిళకు 2500 రైతుబంధు రైతు బీమా ఉచిత కరెంటు వాటిపై సంతకం చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు.బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి మంథని శాసనసభ్యులు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్ బాబు ఎఐసిసి పిసిసి ప్రోటోకాల్ సభ్యుడు హరకర వేణుగోపాలరావు ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాక తనయుడు డాక్టర్ వివేక్ వెంకటస్వామి లు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పై స్థానిక ఎమ్మెల్యే వైఖరి పై తీవ్రస్థాయి విమర్శలు కురిపించారు. కాంగ్రెస్ అభ్యర్థి ముక్కాల్సిన మాట్లాడారు ఈ సమావేశంలో ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ

**జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు.**

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్11/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు. తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు మరియు అలంపూర్ తాలూకా సంచార జాతుల సంఘం అధ్యక్షులు అయిజ అశ్వ మారెప్ప ఆదేశాల మేరకు మిత్రులకు తెలియచేయునాది ఏమనగా న్యాయ బద్దమైన ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టద్దతకై శనివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో మన జాతి ముద్దు బిడ్డ మాన్య మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే చలో విశ్వరూప మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వస్తున్న భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ విశ్వరూప మహాసభలో మన చిరకాల కోరికైన వర్గీకరణపై కీలక ప్రకటన చేయబోతున్నారు. కావున ఈ కీలక సమయంలో మన జాతి కోసం మన బేడ బుడగ జంగం లు అధిక సంఖ్యలో పాల్గొని విశ్వరూప మహా సభను చేయడానికి భారీగా తరలి వెళ్లిన బేడ బుడగ జంగం హెలియో దాసరి సంఘం నాయకులు బయలుదేరడం జరిగింది.

# కాంగ్రెస్‌లో జోరందుకున్న చేరికలు

**పురుమల్ల శ్రీనివాసు ను ఆశీర్వదిస్తున్న ప్రజలు.**

కరీంనగర్ జిల్లా బ్యూరో, 11 నవంబర్,(అక్షరం న్యూస్)

కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు యువత అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారు.చేరికలు ఊపందు కున్నాయి .దీపావళి తర్వాత ఇంకా చాలా చేరికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బిఆర్ఎస్ పని ఖతం అని జనమే అంటున్నారు. విన్నదే విని విని విసుగు చెంది, అభివృద్ధికి నోచుకోని ప్రజలు 15 సంవత్సరాల నుండి బతుకులు మారక, విసిగి పోయిన జనం పురుమల్ల శ్రీనివాస్ ను ఆశీర్వదిస్తున్నారు, కాంగ్రెస్ ను గెలిపించాలని, పురుమల్ల శ్రీనివాస్ ను, శీనన్న మేము మీకు సహకరిస్తాం పార్టీలో చేరుతం మీతో తిరుగుతం అని ప్రజలు స్వతహాగా ముందుకు వస్తున్నారు, ఈసారి కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకుంటాం అని ప్రజలు వారి నోట చెప్పడమే విశేషం అంటున్నారు. గెలిపించు కోవాలని ప్రజలు వారి ఇష్టం కొద్ది పార్టీలో చేరుతున్నారు ,కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై శనివారం రోజు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అధ్వర్యంలో నగునురు గ్రామానికి చెందిన భూపతి రెడ్డి,




కృష్ణ రెడ్డి, ఎల్కపల్లి వీరేశం, మహేష్, కొతకొండ ప్రవీణ్ పెద్ద సంఖ్యలో మహిళలు యువకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పురుమల్ల శ్రీనివాస్,

కరీంనగర్ పట్టణంలోని 21 వ డివిజన్ లో బి ఆర్ ఎస్ అధ్యక్షులు అండెం ప్రభాకర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చక పార్టీకి రాజీనామా చేసి నేడు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరింగింది, వారితో పాటు ఎడ్ల లక్ష్మణ్, ఎడ్ల శివ, తిరుపతి రెడ్డి, సాగర్, రఘుపతి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పురుమల్ల శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమంలో 21వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు ,అలాగే తదనంతరం కరీంనగర్ పట్టణం లోని సుభాష్ నగర్ 23 వ డివిజన్ బిట్ల రవికుమార్ తో 30 మంది కి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అభ్యర్థి పురుమళ్ళ శ్రీనివాస్ వెంట డిసిసి మైనార్టీ ప్రెసిడెంట్ మహమ్మద్ తాజ్, టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ అఖిల్, యూత్ కాంగ్రెస్ డిస్టిక్ ప్రెసిడెంట్ పడాల రాహుల్, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు రాజీనామా
# కాంగ్రెస్ లో చేరిన అబ్దుల్ అజీజ్

- **బాల్కసుమన్ మోసంతో కౌన్సిలర్ రాజేష్-ప్రేమలత,సత్యపాల్,శ్రీనివాస్,కల్పన,పుష్ప రాజీనామాలు**
- **చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ ను గెలిపిద్దాం- బాల్కసుమన్ ను ఓడించాలని ప్రకటన**
- **రామకృష్ణపూర్ లో కాళీ అవుతున్న బిఆర్ఎస్ దుకాణం**



మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్, నవంబరు11, (అక్షరం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి.అబ్దుల్ అజీజ్ ఆయన అనుచరులతో కలిసి ఆ పార్టీకి రాజీనామా చేసి శనివారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో బెల్లంపల్లిలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆ క్రమంలో చూస్తే..బిఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి బాల్కా సుమన్ మోసంను ఆలస్యంగా తెలుసుకున్నట్లు అబ్దుల్ అజీజ్,క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 22వ వార్డు కౌన్సిలర్ రాజేష్-ప్రేమలత,యువ నాయకులు సత్యపాల్ తెలిపారు.ఆ బాల్క సుమన్ చెప్పే మాటలను ఆయన చేస్తున్న మోసాలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో కూడా నమ్మి మోసపోవద్దని తెలిపారు.ముఖ్యంగా ఆత్మభిమానం చంపుకొని ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు పేర్కొన్నారు.అయితే కాంగ్రెస్ పార్టీ చెన్నూరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వివేక్ వెంకటస్వామితో దశాబ్దాల కాలం నుంచి స్నేహపూరితమైన పరిచయాలు ఉన్నట్లు అజీజ్ వివరించారు.ముఖ్యంగా బాల్క సుమన్ నియంత పాలనతో చేస్తున్న బెదిరింపులు ఇంకా ఆయన గౌరవం లేకుండా మాట్లాడే విధానంపై నిప్పులు చెలరేగారు.ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో చెన్నూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు,సింగరేణి కార్మికులు కార్మిక కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి వివేక్ వెంకటస్వామి యొక్క చేతి గుర్తుకు వాళ్ల యొక్క అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆ తదుపరి కార్యక్రమాలు ఇప్పటినుంచి వివేక్ గెలుపు కోసం ఉదృతంగా చేపడ తామని ప్రకటించారు.అలాగే బిఆర్ఎస్ నాయకులు రామగిరి శ్రీనివాస్,మహిళా నాయకురాలు నరెడ్ల కల్పన,పుష్పలు కూడా ఆరోజు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

## పెప్పర్ స్ప్రే కొట్టిన నుంచి ఆయనకు ఏమో అయ్యింది

- **సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్**
- **కులాల ప్రస్తావన తీసుకువస్తున్న పొన్నం**
- **పొన్నంపై మండిపడ్డ వొడితల**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 11 (అక్షరం న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ శనివారం భీమదేవరపల్లి మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో తీవ్రంగా మండిపడ్డారు. "ఒకయన కరీంనగర్ నుంచి వచ్చిండు. పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే కొట్టిన నుంచి ఆయనకు ఏమో అయ్యిందని నా అనుమానం. అందుకే ఆటీటు చేస్తుండు. మూడు సార్లు కరీంనగర్ లో పడ్డాడు. నాలుగోసారి ఇక్కడ పడిపోబోతుండు" అని పొన్నం ప్రభాకర్ ను ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ గెలిస్తే ఏమవుతుందో తెలుసుకోవాలని ప్రజలను కోరారు .కాంగ్రెస్ గెలిస్తే మన్ను తిన్నాల్సి వస్తుందని హెచ్చరించారు. మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా హుస్నాబాద్ నియోజకవర్గం బ్రహ్మండమైన అభివృద్ధి జరిగిందన్నారు. మరింత అభివృద్ధి జరిగేందుకు మరోసారి గెలిపించాలని కోరారు. పార్లమెంటులో తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో పెప్పర్ స్ప్రే నాటకాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టు 95 శాతం పూర్తయిందని, ఎలక్షన్ల అనంతరం ప్రాజెక్టును ప్రారంభించుకొనున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజవర్గ భూములను గోదారి జలాలతో ముద్దాడేల చేసిన ఘనత బి.ఆర్.ఎస్ కే దక్కుతుందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్ నియోజవర్గంలో ఎన్నడూ లేనివిధంగా పొన్నం ప్రభాకర్ కులాల ప్రస్తావన తీసుకు వస్తున్నాడని మండిపడ్డారు. అనంతరం రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల తో పాటు బిఆర్ఎస్ మేనిఫెస్టో ను ప్రజలకు అర్థమయ్యేలా క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గాల ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత, జెడ్పిటిసి వంగ రవీందర్, మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగూర్ల



హన్మకొండ/పరకాల/ నవంబర్ 11, అక్షరం న్యూస్.

పరకాల నియోజ కవర్గం నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన లటికే శ్రీనివాస్ తండ్రి రాజయ్య మృతి చెందిగా ఆయన మృత దేహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఆయనతోపాటు నాయకులు ,తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, గ్రామ ఉప సర్పంచ్ నాగుర్ల ధర్మ రావు, ఆరే సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు నాగుర్ల సంతోష్ రావు, వరికేల దేవరావు ,గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి రాజీరు నగూర్ల బాబురావు, నగుర్లా రాజేశ్వరరావు, సురావు రాజయ్య, సూరవు శివ రావు, ఇటికల నర్సింగరావు, వరికెల రాజు మొడే మోహన్ రావు , హనీగే కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపైనే ధాన్యం ఆరబోత

- **కల్లాల ఏర్పాటుకు స్థలాలు కరువు**
- **రోడ్లపై ధాన్యం కుప్పలు**
- **ప్రమాదాల బారిన వాహనదారులు**

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 11 (అక్షరం న్యూస్) రోడ్లపై రైతులు ధాన్యం కుప్పలు ఆర బోస్తుండటంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి.రోడ్లపై వరి ధాన్యం కుప్పలు ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్నాయి.రైతులు ఇష్టానుసారం రోడ్డుపై ధాన్యం కుప్పలు రోజుల తరబడి ఆరబోస్తుండటంతో ప్రమాదాలకు మరింత ఊతమిస్తోందని వాహనాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామం నుండి కొత్తకొండ గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణ దశలో ఉంది. రహదారి నిర్మాణ పనులు ఒకపక్క జరుగుతుండగా, మరొకపక్క రోడ్డు పై ధాన్యం ఆరబెడుతున్నారు. రోజంతా ఆరబోసిన ధాన్యం సాయంత్రం కాగానే ఎక్కడిక్కడే కుప్పలుగా చేసి మరుసటి రోజు ఉదయాన్నే మళ్లీ ఆరోబోస్తున్నారు. రాత్రంతా ధాన్యం కుప్పలు అక్కడే ఉంచడంతో చీకట్లో కుప్పలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఎన్నికల వేళ సరిహద్దులో గట్టి నిఘా

**ఎక్సైజ్ శాఖ అధికారి సైదులు**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ నవంబర్11/అక్షరం న్యూస్:-మండల పరిధిలో ఎన్నికల వేళ సరిహద్దులో గట్టి నిఘా ఎక్సైజ్ శాఖ అధికారి సైదులు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎన్నికల వేల గట్టి నిఘా సరిహద్దుల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు రాయచూరు గద్వాల సరిహద్దు నందిన్నె దగ్గర ముగ్గుర ఎస్సైలు ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు,ఎనిమిది మంది కానిస్టేబుళ్లతో సరిహద్దు నిఘా బృందాన్ని ఏర్పాటు చేసినట్టు ఎక్సైజ్ శాఖ అధికారి సైదులు తెలిపారు. ఈ బృందంలో ఉన్న అందరు సిబ్బంది 24 గంటలు తనీకీలు నిర్వహిస్తారని కర్ణాటక మద్యం వాహనాల్లో తరలిస్తూ పట్టుబడితే కేసులు పెట్టి వాహనాలు సీజ్ చేస్తామని 5 సంవస్థరాలు జైలుశిక్ష లక్ష రూపాయల జరిమానా పడే అవకాశం ఉంటుందన్నార తెలంగాణ రాష్టమధ్యం వాహనాలలో పరిమితికి మించి ఉండి పట్టుబడిన వారిమీద కూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు పరిమితికి మించి నగదు ఉన్నా వాటికి సంబంధించిన వివరాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు ఇవే కాక సర్వేలెన్స్ టీమ్ నిరంతరం జిల్లా వ్యాప్తంగా 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తుందన్నారు. కావున జిల్లా ప్రజలందరూ కూడా ఎక్సైజ్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

## అకిట్స్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /నవంబర్ 11**

సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ : మండలం లోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలామ్ ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం నాడు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ లు రమేష్, శ్రీకాంత్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన లు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ లు మాట్లాడుతూ విద్యార్థులు మధ్య సహృద్భావ వాతావరణం పెంపొందించిన కి కార్యక్రమం ఎంతగానో చేస్తుందన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు అవసరమైన సలహాలు అందిస్తూ వారు తమ లక్ష్యసాధనకు కృషి చేసే విధంగా దిశా నిర్దేశం చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలన్నారు. బీటెక్ రెండో సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘన స్వాగతం తెలిపార. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్ ఓ డి లు వెంకటేశ్వర్లు బాబురావు లకపతి మునీర్ కృష్ణమోహన్ సతీష్ రెడ్డి వినోద్ అస్మాత్ పాషా అధ్యాపకులు అయూబ్ నాగరాణి రోజా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎమ్ ఎల్ ఏ గా సామాన్యుడు జనగామ తిరుపతి పోటి



జ్యోతి నగర్ నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఎన్ టి పి సి కి చెందిన జనగామ తిరుపతి న్యూ ఇండియా పార్టీ నుండి పెద్దపల్లి ఎమ్ ఎల్ ఏ అభ్యర్థిగా రామగిరి మండలం సుందిల్ల గ్రామానికి చెందిన జనగామ తిరుపతి పోటీచేస్తున్నారు. స్వగ్రామం సుందిల్ల అయినా వృత్తి రీత్యా ఎన్టీపీసీలో నిరాడంబరమైన సాధారణ జీవనం కొనసాగిస్తూ సామాజిక బాధ్యతగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తూనే రాజకీయాలలో కూడా తనదైనా శైలిలో చురుకుగా పాల్గొంటున్నారు. ప్రతి సమస్యపై స్పందింజటం ఆయన నైజం. నమ్మిన సిద్ధాంతం కోసం పాతిక సంవత్సరాలుగా న్యూ ఇండియా పార్టీ లోనే కొనసాతు పార్టీనీ నిర్మానం చేస్తు ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు. న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు డా జే వి రాజు గారి నాయకత్వం లో ఆర్థిక స్వేచ్చ ఉద్యమంని ఉత్తర తెలంగాణ లో ముమ్మరం చేశారు. లిఓటు న్యూ ఇండియా పార్టీకి - అధికారం ప్రజలకులి

లిఓటు విలువ పెంచుదాం - భారత రాజ్యాంగాన్ని కాపాడుదాంలి అనే నినాదాలతో పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలను కలుస్తున్నారు. ఏవిధమైన ఆర్భాటాలు లేకుండా ప్రజలను ప్రాలోబాలకు లోనుచేయకుండా ఓటు వేయాలి అని చైతన్య పరుస్తున్నారు. న్యూ ఇండియా పార్టీ భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాలలో ప్రధాన భూమిక ఉంటుంది అని జనగామ తిరుపతి జ్యోస్యం చెప్పారు.

## అయిజ మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్11/అక్షరం న్యూస్:-మండల పరిధిలో అయిజ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో సంకాపురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ప్రస్తుత డైరెక్టర్ రాముడు ఆద్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి. అనంతరం అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు ను బారి మెజారిటీ తో గెలిపించాలని కోరారు. సంకాపురం రాముడు ని తిరుమల రెడ్డి ఏవిదంగా చూసుకున్నాడో అదే విదంగా నేను చూసుకుంటా అని చల్ల అన్నారు. అధిక సంఖ్యలో భారిగా రాముడన్న సైన్యం ఆద్వర్యంలో కార్యకర్తలు తరలి వచ్చి విజయుడు కు బారి మెజారిటీ రాముడన్న సైన్యం ఆద్వర్యంలో ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు,ఎంపీటీసీలు,ఉపసర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు,సింగిల్ విండో డైరెక్టర్స్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు మరియు రాముడన్న సైన్యం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చెల్లా వెంకట్రామిరెడ్డి ను

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్11/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

ఘూనా స్వాగతం పలికారు బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చెల్లా వెంకట్రామిరెడ్డి ను. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోకీ చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి నివాసానికి విచ్చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చెల్లా వెంకట్రామిరెడ్డి చిన్నారితో బొట్టు పెట్టించి పూలమాలతో బాణాలతో

ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా వెంకటరామ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు చెల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అభ్యర్థిని గెలిపించి అలాగే బిఆర్ఎస్ పార్టీని ముందుకు నడిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లికార్జున్ రెడ్డి కి తెలియజేశారు. అలాగే మల్లికార్జున్ రెడ్డి భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థున్ని గెలిపించుకుంటామని చెల్లా వెంకట్రామిరెడ్డి వెంకట్రా రెడ్డి తో అన్నారు. అలాగే తన తోటి కార్యకర్తలు బంధుమిత్రులు స్నేహితులు కు తెలియజేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు అయ్యప్ప స్వాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభకు బయలుదేరిన మాదిగ ఉద్యోగసంఘ నాయకులు

సూర్యాపేట/నేరేడుచర్ల/నవంబర్ 11 (అక్షరం న్యూస్):-



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాదిగల"విశ్వరూప మహాసభ"ను విజయవంతం చేయడానికి నేరెడుచర్ల మున్సిపాలిటీ నుంచి బయలుదేరిన మాదిగ ఉద్యోగసంఘ నాయకులు, మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో గత29సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకై అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ శనివారం భారత ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యే విశ్వరూప మహాసభ అణగారిన వర్గాల ఆకాంక్షను తెలియ జేస్తుందని నాయకులు అన్నారు మాదిగ ఉద్యోగసంఘ నాయకులు బట్టు మధు, బ చ్చలకూరి సుందరరావు మచ్చ రఘు మచ్చ ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ నాయకులు అమరారపు భరత్ సభకు తరలి వెళ్లారు.

## రైతు రాజ్యం స్థాపించుకొందాం...వరికెల కిషన్ రావు



హన్మకొండ/పరకాల/ నవంబర్ 11, అక్షరం న్యూస్.

రైతుకు మేలు చేసే పార్టీలనే గెలిపించుకుందాం రైతు రాజ్యం స్థాపించుకుందాం రైతును రక్షించుకుందాం తెలంగాణ రైతు రక్షణ సమితి అని ఆవేదన వ్యక్తం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో సార్వత్రిక ఎన్నికలు రానున్నవి. ఓటు అనే ఆయుధం మన చేతిలో ఉన్నది. రైతులు పండించిన పంట సాగు ఖర్చుకు మూడు రేట్లు ఉండే విధంగా కనీస మద్దతు ధర నిర్ణయించి, ఎం ఎస్ పి కి చట్టబద్ధత ప్రకటించి కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి.తప్పించు కోలేని అత్యవసర ఖర్చులు వచ్చినప్పుడు ప్రవేట్ అప్పుల బారిన పడకుండా ప్రతి రైతుకు కౌలు రైతులకు పంట రుణాలు అదనంగా షూరిటీ లేకుండా బ్యాంకుల ద్వారా బ్యాంకుల ఐదు లక్షలు రుణ సౌకర్యం అందించాలి.దేశ జనాభాలో , రాష్ట్ర జనాభాలో 50% పైగా వ్యవసాయం పైన ఆధారపడిన ఉన్న రైతులందరం మన సమస్యలు తీరుస్తామని మేనిఫెస్టోలో ప్రకటించే పార్టీలకే మన ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

## బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా ధారావత్ శోభన్ నాయక్ నియామకం...



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 11/అక్షరం న్యూస్:-బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన ధారావత్ శోభన్ నాయక్ ను నియమిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్ శనివారం నాడు ఉత్తర్వులను జారీ చేశారు.శోభన్ నాయక్ విద్యార్థి దశనుండే బిజెపి సంస్థ అయినా బీజేవైఎం కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొని ఉమ్మడి రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాల్లో ముందుండేవారు.బిజెపి ప్రభావం లేని ఒకానొక దశలో కేసముద్రం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా పార్టీని నడిపించాడు.అలాగే పార్టీ ప్రధాన కార్యదర్శిగా,శక్తి కేంద్రం ఇన్చార్జిగాను బాధ్యతలను చేపట్టాడు.శోభన్ నాయక్ సేవలను గుర్తించి జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధిగా నియమించినట్లు తెలిపారు.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్ రావుకు,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు,జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లకు,మండల అధ్యక్షులు పొదిల నరసింహారెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు...

## బి ఆర్ ఎస్ లో చేరిన 23. వ. డివిజన్ మోమిన్ నగర్ లో ముస్లిం మైనార్టీ మహిళలు యువకులు



జ్యోతి నగర్ నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డిప్యూటీ మోయర్ నడిపల్లి అభిషేక్ ఆధ్వర్యంలో 23వ డివిజన్ మోమిన్ నగర్ నుంచి ముస్లిం మైనారిటీ మహిళలు యువకుల టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిక ఈ సందర్భంగా డిప్యూటీ మోయర్ అభిషేక్ మాట్లాడుతూ కోరకండి చందర్ను గెలిపించుకోవాలని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమం లో దాసరి ఆనంద్ వాజీద్.. సద్దు.. అషు.. ఆయూబ్ సబ్బీర్ స్థానిక పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### మండల అధ్యక్షుడిగా కమ్మంపాటి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొలిశెట్టి మధు వర్మ

సూర్యాపేట/నేరేడుచర్ల/నవంబర్ 11,అక్షరం న్యూస్:-

బీసీలంతా ఐక్యతతో, కలసికట్టుగా ఒకే తాటిపై నిలబడినప్పుడు బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయ నాయుడు అన్నారు. మండల కేంద్రంలో శనివారం నాడు బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో నూతనంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా కమ్మంపాటి కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి మధు వర్మ, జిల్లా సహాయ కార్యదర్శిగా అంబటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా మడ్డి నరేష్, మండల కోశాధికారిగా వెన్నం సురేష్ నాయుడు, జనరల్ సెక్రటరీగా బొల్లం గోపి, చేనగాని విజయ్ కుమార్ లకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయ నాయుడు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే బీసీలు ఎంతో ఐక్యత సాధించారని ఇది హర్షించదగ్గ పరిణామం మరింత వేగంగా వడివడిగా అడుగులు వేయాలని భవిష్యత్తులో బీసీలదే రాజ్యాధికారం కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీకాంత్, బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, బీసీ నాయకుడు రావుల సత్యం, సిరికొండ శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ధన్వంతరి దేవి జయంతి

సూర్యాపేట/నేరేడుచర్ల. నవంబర్ 11 (అక్షరం న్యూస్)

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నాయీ బ్రాహ్మణులు ఆధ్వర్యంలో శనివారం ధన్వంతరి దేవి జయంతిని ఘనంగా నిర్వహించారు నాయీ బ్రాహ్మణులు మాట్లాడుతూనాయి బ్రాహ్మణ కులదేవత ధన్వంతరి దేవి నాయి బ్రాహ్మణ యొక్క భారతదేశంలో మొట్టమొదటి ఆయుర్వేదిక మూలపురుషుడి దేవత గా వైద్య నారాయణ భారత దేశ ప్రజలు ఆయుర్వేదిక పేరుపొందిని నాయీ బ్రాహ్మణుడు మొదటి సర్జన్ పేరు పొందినాడు ఆధునిక యుగంలో ప్రజల యొక్క ఆరోగ్యానికి మూల ఆయుర్వేదిక్ ని ప్రజలకు పరిచయం చేసిన వైద్య బ్రాహ్మణులు, నాద బ్రాహ్మణులు ,క్షురకులు మంత్రస్థానులు ,ఆధునిక యుగంలో ఇప్పుడున్న వైద్య విధానానికి ముందుటనే నాయీ బ్రాహ్మణులు ఆయుర్వేదికం గా మూలపురుషులు ఎందరికో సేవలందిస్తూ కళ్యాణానికి శుభకార్యాలకు నాయీలు ముందు భారతదేశానికి వైద్యాన్ని అందించారు ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడిగా మెగరాల వాసు ప్రధాన కార్యదర్శిగా కాపర్తి శీను గౌరవ అధ్యక్షులు మెగరాల సత్యనారాయణ కోశాధికారి మేడిపల్లి నాగయ్య హుజూర్నగర్ నియోజకవర్గ యూత్ లీడర్ మిడిసిన మెట్ల సతీష్ సమ్మెట వెంకన్న కార్తీక్ పేరూరి శివ నాగరాజు వెంకన్న,మిడిసినమెట్ల కృష్ణ వీరబాబు, మెగరాల ఉదయ్ సుందర్ నాగయ్య వెంకన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడుని భారీ మెజారిటీతో గెలిపించాలని భోజనం విందులో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్11/అక్షరం న్యూస్:-మండల పరిధిలోబీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడుని భారీ మెజారిటీతో గెలిపించాలని.భోజనం విందులో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలోని 14 వ వార్డు సియం సురేష్ ఆధ్వర్యంలో వారి నివాసంలో భోజనం విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో ఎమ్మెల్సీ చల్లావెంకట్రామిరెడ్డి. అనంతరం మాట్లాడుతూ సియం సురేష్, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్లలను,బిఆర్ఎస్ కార్యకర్తలను అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. అనంతరం సియం సురేష్ ఇంట్లో భోజనం విందులో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయానికై సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలి




సూర్యా పేట నేరేడు చర్ల నవంబర్ 11(అక్షరం న్యూస్):-

హుజూర్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి విజయానికై సిపిఐ పార్టీ , ప్రజా సంఘాల శ్రేణులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శనివారం నాడు నేరేడుచర్ల సిపిఐ పార్టీ, ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో లోపాయకారి ఒప్పంద కుదుర్చుకు న్న బిఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు తెలంగాణలో సిపిఐ పార్టీ కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నదని హుజూర్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయానికి సిపిఐ శ్రేణులు కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం అధ్యక్షత వహించగా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మీ నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలక వీడు మండల కార్యదర్శి ముళ్ళ జానయ్య రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న మహిళా నాయకురాలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## హలో మాదిగ చలో హైదరాబాద్ బయలుదేరిన నేరేడుచర్ల మండల వాసులు...



సూర్యాపేట/నేరేడుచర్ల/నవంబర్ 11 ( అక్షరం న్యూస్):-నేరేడుచర్ల మండలంలో ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభ తరలి వెళ్తున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల వివిధ విద్యార్థులు విద్యావంతులు వికలాంగులు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కు తక్షణమే చట్టబద్ధ బిల్లు కనిపించాలని కోరుతూ నేరేడుచర్ల మండలంలోని పలు పలు గ్రామాల నుంచి హలో మాదిగ చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి జిల్లా మండల నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ పున్నయ్య మాదిగ ఎడవల్లి అరుణ్ మాదిగ సైదులు మాదిగ గ్రామ నాయకులు ఒగ్గు అబ్బురం మాదిగ పల్లె నాగయ్య పల్లె దేవయ్య గోపి అంజి సురేష్ సిద్ధపంగు సైదులు నరేష్ నవీన్ సాయి సాయి వర్మ జై మాదిగ జై మందకృష్ణ జై భీమ్ వీళ్ళందరూ పాల్గొన్నారు

## నల్లూరి సుబ్బారావు వర్ధంతిని పురస్కరించుకొని వనవాసి కి బియ్యం వితరణ



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 11౹ గుంటూరు వాస్తవ్యులు నల్లూరి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా వారి సతీమణి నల్లూరి ఉదయలక్ష్మి కుమారులు కోడళ్ళు నల్లూరి బాబ్జి ఉమా నాగరాజు శ్రీదేవి లు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయమునకు గొట్టిపాటి ఉషారాణి పోలిన రమాదేవి ల ద్వారా 25 కేజీల బియ్యం మరియు ఒక పూట భోజనమును ఏర్పాటు చేశారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ పై వివరణ,సందేహాలపై స్పష్టత,విధుల నిర్వహణ పై సూచనలు

- **అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తు,అరహత పత్రలు,తిరస్కరణ పై అవగాహన**
- **అభ్యర్థుల గుర్తుల(చిహ్నాలు) కేటాయింపుకై నిబంధనలు,సందేహాల స్పష్టత,సూచనలు,**




జ్యోతి నగర్ నవంబర్ -11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శనివారం, (ఎలక్షన్ కమిటీ ఆఫ్ ఇండియా)ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రామగుండం ఆర్.వో.కార్యాలయం నందు రిటర్నింగ్ అధికారి,ఏ.అర్.ఒ.లు,ఇతర స్టాఫ్ పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ,విధులను నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్ లో అన్నారు.ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ నామినేషన్ దరఖాస్తు ప్రక్రియ నవంబర్ 10 సాయంత్రం 3గంటలకు ముగిసిందని,స్వతంత్ర అభ్యర్థులు,రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తులు పత్రాలపై పరిశీలన, అభ్యర్థుల పేరు ఖరారు పై,అరహత పత్రలు,అఫిడవిట్, స్క్రూటినీ, సందేహాలు,సూచనలు,వివరాలపై అవగాహన కల్పించడం జరిగింది.అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తు పత్రాలు పరిశీలన,నామినేషన్ తిరస్కరణ సంబంధించి సందేహాల పై స్పష్టత,సూచనలు తెలియజేశారు.జాతీయస్థాయి,రాష్ట్రస్థాయి రాజకీయ పార్టీలు,వాటి గుర్తింపు,ఆమోదం,రిజిస్టర్డ్చిహ్నాలపై సందేహాలు,సూచనలు తెలియజేశారు. స్వతంత్ర అభ్యర్థులు,రాజకీయ పార్టీల అభ్యర్థుల మధ్య కేటాయించవలసిన చిహ్నాలు(గుర్తులు), వాటి సర్దుబాటు,సంబంధించిన వివరాలు, నియమాలు, సూచనలు తెలియజేయడం జరిగింది.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రిటర్నింగ్ అధికారి (ఆర్. ఒ.) అరుణ శ్రీ,ఏ.ఆర్.ఒ లు కుమారస్వామి,రామ్మోహన్ రావు,జ్యోతి, డిప్యూటీ తాసిల్దార్ లు,ఇతర స్టాఫ్ పాల్గొన్నారు.

## నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్...

- **కాంగ్రెస్ అసమ్మతి అంతా ఒక్కటయ్యారు**
- **నూరు శాతం గెలుపు మాదే అంటున్న నేతలు**

మెదక్ బ్యూరో/ నర్సాపూర్/ నవంబర్ 11( ప్రజా దర్బార్ )



గాలి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీఅధికార ప్రతినిధిఆంజనేయులు గౌడ్( రెడ్డిపల్లి), రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రె డ్డి, కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిలిలి లచర్చలు సఫలం... రెండు వర్గాలు ఒకటైన వేల కాంగ్రెస్ పార్టీ ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అంటున్న ముఖ్య నేతలు... నేడు నాలుగు గంటలకు తూప్రాన్ లేదా దౌల్తాబాద్ ఏరియాలో ఓ ఫామ్ హౌస్ లో ఇరు వర్గాల నర్సాపూర్ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, యువత నాయకులు భారీ ఎత్తున సమావేశం... సోమవారం నుండి ఇరువర్గాల కలయికతో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి కోసం అందరు కలిసికట్టుగా పని చేయనున్నట్లు ప్రాథమిక సమాచారం..

## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్, నవంబర్ 11అక్షరం న్యూస్:-

హైదరాబాద్ లోని రాజేంద్రనగర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సన్‌సిటీ వద్ద క్రాకర్స్ దుకాణంలో మంటలు చెలరేగాయి. దీంతో పక్కనే ఉన్న దుర్గా భవాని ఫుడ్‌జోన్‌కూ మంటలు వ్యాపించడంతో అందులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో మరో మూడు దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. కాగా, ఒక్కసారిగా భారీ శబ్ధం రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. మంటలు భారీగా ఎగసి పడటంతో జనాలు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. నాలుగ్గ ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రమాద సమయంలో దుకాణాల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## జనసేనకు షాకిచ్చిన ఎలక్షన్ కమిషన్

హైదరాబాద్, నవంబర్ 11(అక్షరం న్యూస్:-

జనసేన పార్టీకి ఎలక్షన్ కమిషన్ షాక్ ఇచ్చింది. తెలంగాణ ఎన్నికల బరిలో నిలిచిన ఆ పార్టీకి గ్లాస్ గుర్తును కేటాయించలేదు. ఆ సింబల్ ను రిజర్వ్‌లో పెట్ట దంతో జనసేన అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో జనసేన పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. పార్టీ బలం ఉన్న 8 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. అభ్యర్థులంతా గ్లాస్ గుర్తుతో ప్రచారం షురూ చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ పార్టీ ఏం చేస్తుందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నసేనకు తెలంగాణ రా ష్ట్రంలో గుర్తింపు లేకపోవడంతోనే సింబల్ ప్రాబ్లమ్ తలెత్తింది. జనసేన రాష్ట్రంలో కేవలం రిజిస్టర్డ్ పార్టీయే. గుర్తింపు పొందిన పార్టీ కావాలంటే గత ఎన్నికల్లో పోటీ చేయడంతో పాటు పోలైన ఓట్లలో నిర్ణీత శాతం ఓట్లు పొందాల్సి ఉంటుంది. నిబంధనలకు తగిన ఓట్ల శాతం పొందని కారణం గానే ఆ పార్టీకి గుర్తు దక్కలేదు. గ్లాస్ గుర్తు జనసేనకు దక్కని పరిస్థితిలో ఆ పార్టీ అభ్యర్థులను స్వతంత్రులుగా పరిగణిస్తారని చర్చ జరుగుతోంది. దీంతో జనసేన అభ్యర్థులకు ఒక్కొక్కరికి ఒక్కో గుర్తు కేటాయిస్తారా? తాత్కాలికంగా 8 మంది ఒకటే కోరుకుంటారా? అనేది తేలాల్సి ఉంది.

## హైదరాబాద్‌లో డబుల్ చక్కర్లు .. ఉచిత ప్రయాణం



హైదరాబాద్, నవంబర్ 11(అక్షరం న్యూస్:-

హైదరాబాద్ రోడ్ల మీద మళ్లీ డబుల్ డెక్కర్ బస్సులు దర్శనమిస్తున్నాయి. కొద్ది రోజులుగా హుస్సేన్‌సాగర్ చుట్టూ మూడు ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బ స్సులు పరుగులు తీస్తున్నాయి. సందర్శకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఈ బ స్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. గతేడాది ఫిబ్రవరిలో హెచ్‌ఎండీఏ ఎంతో ప్రతిష్టాత్మకం గా ఈ బస్సులను కొనుగోలు చేసింది. ఒక్కో బస్సు రూ.2.5 కోట్ల చొప్పున 3 బస్సులను ప్రవేశపె ట్టారు. కానీ చాలాకాలం వరకు ఈ బస్సులు పార్కింగ్‌కే పరిమితమయ్యాయి. నగరంలో వీటిని అం దుబాటులోకి తెచ్చేందుకు పలు దఫాలుగా సర్వేలు నిర్వహించినప్పటికీ ఇప్పటి వరకు రూట్‌లను ఖరారు చేయలేదు. దీంతో పార్కింగ్‌కే పరిమితమైన ఈ బస్సులను ప్రస్తుతం సాగర్ చుట్టూ తిప్పుతున్నారు. సెక్రటేరియల్, అంబేడ్కర్ విగ్రహం, అమరుల స్మారకం ఏర్పాటు తర్వాత

నెక్లెస్ రోడ్డుకు వచ్చే సందర్శకుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. నగరవాసులే కాకుండా వివిధ రా ష్ట్రాలకు చెందిన పర్యాటకులు, విదేశీ పర్యాటకులు సైతం నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్, పరిసరాలను సందర్శించేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ చుట్టూ ఉన్న అన్ని ప్రాం తాలను సందర్శించేందుకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి.ప్రస్తుతం సాగర్ చుట్టూ మూడు బస్సులు కూడా తిరుగుతున్నాయి. సంజీవయ్యపార్కు, థ్రిల్‌సిటీ, లేక్‌ఫ్రంట్ పార్కు, జలవిహార్, నీరాకేఫ్, పీపుల్స్‌ఎ÷-లాజా, ఇందిరాగాంధీ, పీవీల విగ్రహాలు, అంబే డ్కర్ 125 అడుగుల విగ్రహం తదితర ప్రాంతాలను సందర్శించిన అనంతరం సెక్రటేరియట్‌కు వెళ్లవచ్చు. అక్కడి బస్సు దిగి కొద్ది సేపు అమరుల స్మారకాన్ని సందర్శించి తిరిగి బస్సుల్లోనే ట్యాంక్‌బండ్ వైపు వెళ్లవచ్చు. అనంతరం ఈ డబుల్ డెక్కర్ బస్సులు ట్యాంక్‌బండ్ మీదుగా తిరిగి సంజీవయ్య పార్కు వరకు చేరుకొంటాయి. బస్సు మొదటి అంతస్తులో కూర్చొని ఈ రూట్‌లో ప్రయాణం చేయడం గొప్ప అనుభూతినిస్తుంది. ప్రతి రతి రోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు డబుల్ డెక్కర్ బస్సుల్లో సాగర్ చుట్టూ విహరించవచ్చు. సాయంత్రం 5 గంటల నుంచే ఎక్కువ మంది ప్రయాణికులు డబుల్ డెక్కర్ సేవలను వినియోగించుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరోవైపు శని, ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లోనూ డబుల్ డెక్కర్‌లకు డిమాండ్ కనిపిస్తోంది.

## కార్తిక మాసం వేళ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు




హైదరాబాద్, నవంబర్ 11అక్షరం న్యూస్:-

పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్ర ల్లోని పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌలభ్యం కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు టీఎస్‌ఆర్టీసీ

రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదలో అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలలోని పంచారామ క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశారు. ప్రతి ఆదివారం, పౌర్ణమి ముందు రోజు సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటాయి. టిక్కెట్ ఛార్జీలు రాజధాని రూ.4 వేలు, సూపర్‌లగ్జరీ రూ.3200. దర్శనం, వసతి కోసం రూ.550 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక తెలంగాణలో వేములవాడ, కాళేశ్వరం, రామప్పగుడి, వెయ్యి స్తంభాల గుడి, పాలకుర్తి తదితర దక్కన్ పంచశైవ క్షేత్రాలకు బస్సులు నడుపుతున్నారు. ప్రతి ఆదివారం, కార్తిక పౌర్ణమి ముందురోజు మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి దర్శనం అనంతరం సోమవారం రాత్రికి నగరానికి చేరుకుంటాయి. టిక్కెట్ ఛార్జీలు రాజధాని రూ.2400, సూపర్‌లగ్జరీ రూ.1900, ఎక్స్‌ప్రెస్ రూ.1500గా నిర్ణయించారు.

# చేతి గుర్తుకు ఓటేద్దాం.. అరాచక పాలనను అంతం చేద్దాం...

- మురళి నాయక్ ని గెలిపిద్దాం - మానుకోటను అభివృద్ధి చేద్దాం...
- జాక్ రాష్ట్ర నాయకులు అజ్మీరా సురేష్ నాయక్....



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 11/అక్షరం న్యూస్:-చేతి గుర్తుకు ఓటేసి అరాచక పాలనను అంతం చేయాలని,మురళి నాయకుని గెలిపించుకొని మానుకోటను అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ జాక్ రాష్ట్ర నాయకులు అజ్మీరా సురేష్ నాయక్ అన్నారు.శనివారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తరాల వీరేష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి సభ్యులు దస్రునాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావులు హాజరయ్యారు.టీఎస్ జాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ... నీళ్లు,నిధులు,నియామకాలనే నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమం,త్యాగాలను ఇంటిపేరుగా మార్చుకొని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే ముఖ్యమని ఎందరో యువకులు,విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని తెలిపారు.సకల జనుల ఆకాంక్షను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్ర మోస్తే అందరి బతుకులు మారుతాయని ప్రజలు రెండుసార్లు కేసీఆర్ కు రాష్ట్రాన్ని అప్పగిస్తే,మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడన్నారు.ప్రాజెక్టుల రీ డిజైన్ పేరిట లక్షల కోట్ల ప్రభుత్వ సంపదను ఇంటి సంపదగా కేసీఆర్ మార్చుకున్నాడని ధ్వజమెత్తారు.పది సంవత్సరాల పరిపాలనలో ఉద్యోగాల బర్తీ జరగలేదని,పేపర్ లీకేజ్‌లతో నిరుద్యోగులు మనస్థాపం చెంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.2014,2018 ఎన్నికలలో ప్రజలకు మాయ మాటలు చెప్పి గెలుపొందిన భానోత్ శంకర్ నాయక్ నియోజకవర్గాన్ని తన కుటుంబ సంపదగా మార్చుకొని భూ కబ్జాలు,ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా దోచుకున్నాడన్నారు. నిరుపేదలకు అందాల్సిన దళిత బంధు,బీసీ బంధు,గృహలక్ష్మి వంటి పథకాలను తన అనుచరులకే ఇచ్చుకుంటూ ప్రజలకు తీరని అన్యాయం చేశాడన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు రైతుల రుణమాఫీ ఒకే దఫాలో మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్తును ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ అని,పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఆత్మగౌరవంతో బ్రతికేలా చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు.పది సంవత్సరాలు కేసీఆర్ను నమ్మి అధికారమిస్తే అరాచకాలు చేసుకుంటూ విద్యార్థులను నిరుద్యోగులను రైతులను నట్టేట ముంచిండన్నారు. ఇప్పటికైనా ప్రజలారా ఆలోచించి కబ్జాకోరుకు ఓటెయ్యొద్దని, స్థానికుడు సేవా దృక్పథం కలిగిన డాక్టర్ మురళి నాయక్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో బండారు వెంకన్న,పోలేపాక నాగరాజు,బాలునాయక్, మురళి, వసంతరావు, చాగంటి రాములు,ఏర్పుల వెంకన్న,ఏర్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

# బెల్లంపల్లి,చెన్నూరుల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలి**

**మేడిగడ్డతో కోట్లు మింగిన కెసిఆర్**

**ధరణికి ముందు రైతుబంధు ఎలా ఇచ్చారో చెప్పాలి**

**కాంగ్రెస్ ప్రచార సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు**



మంచిర్యాల,నవంబర్11అక్షరం న్యూస్:-

ఇటు బెల్లంపల్లిలో, అటు చెన్నూరులో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలని, వారి దుర్మార్గాలకు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ విజయ భేరి యాత్రలో భాగంగా బెల్లంపల్లిలో కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, 2004లోనే ఉచిత విద్యుత్ అందించింది తమ పార్టీ అన్నారు. ధరణి లేకపోతే రైతుల భూములు పోతాయని సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ధరణి వెబ్ సైట్ రాకముందు రైతు బంధు నగదు రైతుల ఖాతాల్లో ఎలా పడ్డాయో చెప్పాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 30,500 కోట్లతో నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు కు 1,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనుడు సీఎం కేసీఆర్ అంటూ మండిపడ్డారు...బెల్లంపల్లి సభకు హాజరైన ఈ జన ప్రవాహాన్ని చూస్తోంటే గోదావరి నది ఈ మైదానంలో ప్రవాహించినట్లుంది అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే పేరు కాకా వెంకటస్వామి. దేశంలో గాంధీ కుటుంబంలా తెలంగాణలో వెంకటస్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి పట్టాదారులన్నారు. గడ్డం వినోద్, వివేక్ లను అత్యధిక మెజారిటీతో గెలిపంచాలని ఓటర్లను రేవంత్ కోరారు. ఆదిలాబాద్ ఆత్మగౌరవం పెరగాలంటే ఈ ఇద్దర్నీ గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదిలాబాద్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఇసుక మీద ప్రాజెక్టులు కట్టిన ఘనుడు అంటూ తెలంగాణ సీఎంపై రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ మెడిగడ్డకు తీసుకెళ్లిండు. ఇప్పుడు చూస్తే మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం మిగిలిపోయింది. సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయిందని.. అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా? అదేమైన పేక మేడనా? అని ప్రశ్నించారు. మేడిగడ్డ అణా పైసకు పనికిరాదు.. అన్నారం అక్కరకు రాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'దుర్గం దుర్మార్గాల గురించి తెలంగాణతో పాటు దేశమంతా తెలుసునని, అలాంటి వ్యక్తిని గెలిపించాలని సీఎం కేసీఆర్ చెబుతుండు. అసలు చెన్నూరు ఎమ్మెల్యేకు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయి? సింగరేణి ఉద్యోగాలు, భూముల్ని బీఆర్ఎస్ నేతలు అమ్ముకోలేదా? అలాంటి వారినా కేసీఆర్ గెలిపించాలనేది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను తొలగిస్తాం' అని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు. కానీ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత కరెంట్ కు కాంగ్రెస్ పార్టీ పేటెంట్. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి తీరుతాం. ధరణి తీసేస్తే రైతు బంధు రాదని కేసీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తుండు. అయితే ధరణి రాకముందు 2018లో కేసీఆర్ రైతు బంధు ఎలా ఇచ్చారు?. ధరణి కంటే మెరుగైన టెక్నాలజీని కాంగ్రెస్ అందుబాటులోకి తీసుకొస్తుంది. రైతు భరోసా ద్వారా రైతులకు ప్రతీ ఎకరానికి ఏటా రూ.15వేలు, రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12వేలు అందిస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇచినట్లే... కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది. కాంగ్రెస్ గెలుపుతోనే ఆదిలాబాద్, రాష్ట్రం సైతం అభివృద్ధి చెందుతుందని' టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బెల్లంపల్లి, రామగుండంలలో నిర్వహించిన భారీ బహిరంగసభల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రాణహిత-చేవెళ్ల నిర్మాణం కాకా వెంకటస్వామి కల అని, ఆయన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదన పెట్టారని, ఆయన ఆలోచనతోనే తుమ్మడి హెట్టి వద్ద ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని అన్నారు. కేసీఆర్ ఆ ప్రాజెక్టు ఎ÷-లాన్ మార్చి లక్ష కోట్ల ప్రజాధనం దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ పోరాటంలోనూ కాకా వెంటకస్వామి కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. 2004లో కరీంనగర్ కు సోనియాగాంధీ వచ్చినప్పుడు తెలంగాణ ఇస్తామని ప్రకటన చేయించింది కూడా కాక వెంకటస్వామేనని గుర్తు చేశారు. ఆ కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అండగానే ఉంటూ వస్తోందని అన్నారు. ఇక్కడి ప్రతి కుటుంబంతో ఆ కుటుంబానికి అనుబంధం ఉన్నదన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఓ దుర్మార్గుడని, ఆయన కండ్లకు ఖాళీ భూమి కనిపించొద్దు.. అందమైన ఆడపిల్ల కనిపించొద్దని అన్నారు. దుర్గం దుర్మార్గాల గురించి ఇక్కడి ఆడపిల్లలే బయటికి వచ్చి చెప్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో పెట్టాల్సిన కేసీఆర్.. మళ్లీ గెలిపించుమని ఏ ముఖం పెట్టుకొని ఇక్కడికి వచ్చారని ÷ర్ అయ్యారు. అంటే కేసీఆరే మీ పిల్లలకు రక్షణ ఉండదు.. అని చెబుతున్నారా.? అని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో తనపై నూరు కేసులున్నయ్.. వివేక్ వద్ద వందల కోట్ల రూపాయలున్నయని చెప్పారని, అలాంటి వ్యక్తికి వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. వివేక్ కుటుంబం వ్యాపారాల్లో ఉందని, వాటిలో ఆర్జించిన డబ్బును సేవా కార్యక్రమాలకు కూడా వినియోగిస్తోందని అన్నారు. బాల్క సుమన్ ఓ అవినీతి పరుడని, సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆరోపించారు. ఇక్కడి భూముల చెరబట్టి అమ్ముకున్నారన్నారు.

అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు రక్షణ కరువవుతుందని చెప్పారు. ఆలోచించి చెన్నూరు నుంచి వివేక్, బెల్లంపల్లి నుంచి వినోద్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నిండుమనసుతో కాకా కుటుంబాన్ని ఆశీర్వదించాలని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా అంటే తనకు ఎంతో అభిమానమని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ జిల్లాను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఢిల్లీలోని ఏఐసీసీ ఆఫీసు కాకా వెంకటస్వామి నివాసమని, ఇందిరాగాంధీకి కష్టం వచ్చినప్పుడు వెన్నంటి ఉన్న మహా నేత వెంకటస్వామి అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికీ ఆ ఇంట్లోనే కార్యకలాపాలు జరుగుతున్నాయని వివరించారు. ఇద్దరు గడ్డం సోదరుల తరపున తాను మూడో సోదరుడిగా మీ ముందుకు వచ్చానని వీళ్లిద్దరినీ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. పేదల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, కార్యకర్తల మీద అక్రమంగా పెట్టిన కేసులను ప్రభుత్వం రాగనే ఎత్తేస్తుందని చెప్పారు. ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కులు కాంగ్రెస్ వేనని అన్నారు. 2004లో 9 గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించిన ఘనత వైఎస్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిందని గుర్తు చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తానన్న కేసీఆర్.. 150 గదులతో 2 వేల కోట్లు వెచ్చించి ప్రగతి భవన్ కట్టుకున్నారని ÷ర్ అయ్యారు. చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యాక రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలనను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బెల్లంపల్లి అభ్యర్థి వినోద్ మాట్లాడుతూ.. తమ తండ్రి కాక ఆశీర్వాదంతోనే తాము రాజకీయాల్లో ఉన్నామన్నారు. తాను తన తమ్ముడు వివేక్ ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ఎంత ప్రయత్నించినా సోనియాగాంధీ అపాయింట్ మెంట్

దొరకలేదని, కాక వెంకటస్వామే కేసీఆర్ కు అపాయింట్ మెంట్ ఇప్పించారని అన్నారు. అలా సాధించుకున్న తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేవారు. నవంబర్ 30న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని అన్నారు.



## ఆలోచించి ఓటేయండి

### డబ్బులు తీసుకుంటే మోసపోతారు

### గజ్వేల్ ప్రచారంలో మాజీ ఐఎఎస్ ఆకుల మురళి

గజ్వేల్,నవంబర్11(అక్షరం న్యూస్:-

అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాయని.. ఆ పార్టీలకు ఓటెయొద్దని.. ఓటర్లు డబ్బులు తీసుకోకుండా కుల మతాలకు అతీతంగా ఓటు వేయాలని మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ లో నిర్వహించిన చైతన్య బస్సుయాత్రలో ఆకునూరి మురళి మాట్లాడుతూ... తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో అధ్వాన్న పాలన సాగుతోందని.. ప్రజలకు న్యాయం చేయలేదని.. వాళ్ల కుటుంబ సభ్యుల కుమాత్రం పదవులు కట్టబెట్టాడని విమర్శించారు. సీఎం కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని అన్నారు. గజ్వేల్ నియోజకం అభివృద్ధి చెందలేదని.. 80 శాతం ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇంట్లు అందలేదని ఆరోపించారు. మేడిగడ్డ అన్నారు బ్యారేజీలు ఇంకా పూర్తికాలేదని.. అవి పూర్తి కావాలంటే 52వేల కోట్లు కావాలని అన్నారు. మరోవైపు బీజేపీని కూడా నమ్మే పరిస్థితి లేదని.. లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి.. ప్రభుత్వ ఉద్యోగాల కోటా తగ్గించారని విమర్శించారు. ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టిస్తామని చెప్పి మోదీ ప్రజలను మోసం చేశారని అన్నారు. మోదీ తన దోస్తులకు 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని ఆకునూరి మురళి ఆరోపించారు. బీజేపీ, బీఆర్ ఎస్ రెండూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశాయని.. ఆ పార్టీలకు ఓటెయొద్దని ఆకునూరి మురళి కోరారు.

## సమాజాంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం

### ఎన్నో ఛీత్కారాలు ఎదుర్కొన్నాం

### మోడీ సభలో మంద కృష్ణ మాదిగ భావోద్వేగం

### ఓదార్చి అనునయించిన ప్రధాని మోడీ

హైదరాబాద్,నవంబర్11(అక్షరం న్యూస్:-

మాదిగల్ని సమాజంలో మనుషులుగా చూడలేదని, తాము ఎదురైతే దూరం దూరం వెళ్లేవారంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశువుల కంటే హీనంగా సమాజం తమను చూసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన మాదిగల తరఫున మాదిగల విశ్వరూప సభకు హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాము ఊహించని కల అన్నారు. సమాజంలో తమను హీనంగా చూసిన రోజు నుంచి, మనల్ని గుర్తించి, మన సమస్యల్ని తెలుసుకునేందుకు దేశానికి పెద్దన్న అయిన ప్రధాని మోదీ వచ్చారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. 'తమ సామాజిక వర్గానికి ధైర్యం చెప్పిన నేత ప్రధాని మోదీ. దశాబ్దాలుగా మమ్మల్ని హీనంగా చూశారు. మాదిగలకు పెద్దన్నగా మోదీ మాకోసం వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లా మాటలు చెప్పే పార్టీ బీజేపీ కాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల సామాజిక న్యాయం కేవలం ఉపన్యాసాలకు పరిమితమైంది. బీసీని సీఎం చేస్తానని చెప్పిన దమ్మున్న నేత మోదీ. అంబేద్కర్ స్ఫూర్తితో దేశానికి సామాజిక న్యాయం చేస్తున్న వ్యక్తి ప్రధాని మోదీ. పేద కుటుంబం నుంచి వచ్చిన బీసీ వ్యక్తి దేశానికి ప్రధాని అయ్యారు. ప్రపంచ దేశాలలో ప్రభావం చూపుతున్న నేతగా ఎదిగారు. తెలంగాణ గడ్డమీద సైతం బీసీ బిడ్డను సీఎం చేస్తానని మీరు చేసిన ప్రకటన మాకు ఎంతో ధైర్యాన్నిచ్చారు. సామాజిక న్యాయం అనే అజెండా లేకపోతే ప్రధాని మోదీ మా మీటింగ్ కు వచ్చే వారు కాదు. బీసీల కంటే అట్టడుగున ఉన్న దళితుల్ని రాష్ట్రపతిని చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక గిరిజనుల్ని సైతం రాష్ట్రపతి చేశారు. కాంగ్రెస్ హయాంలో ఇలాంటివి జరగలేదు. కేసీఆర్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన వారిలో నేను ఒకడిని. కానీ కేసీఆర్ ప్రభుత్వంలో 18 మంది మంత్రులుంటే ఒక్క మాదిగ మంత్రి లేరు. 10 మంది మాదిగ ఎమ్మెల్యేలు ఉంటే ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. వెలమ సామాజికవర్గం ఒక్కశాతం కూడా లేకున్నా కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, హరీష్ రావు ఇలా ఎంతో మంది మంత్రులయ్యారు. రెడ్లలో ఏడుగురు మంత్రులయ్యారు. కానీ మాదిగలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు' అని పలు కీలకాంశాలు ప్రస్తావించారు. మహాసభ వేదికపై మందకృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మందకృష్ణ మాదిగను ప్రధాని మోదీ భుజం తట్టి ఓదార్చారు. విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు.

## దీపావళి పండగతో ఆనందం వెల్లివిరియాలి

### శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్లు..ముఖ్యమంత్రులు

హైదరాబాద్,నవంబర్11అక్షరం న్యూస్:-

దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ తెలుగు రాష్ట్రాల గవర్నర్లు తమిళ సై, నజీబ్, ముఖ్యమంత్రులు కేసీఆర్ , జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి ఇళ్లలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లి విరియాలని అన్నారు. జాగ్రత్తలు తీసుకుంటూ బాణాసంచా కాల్చాలని, కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని సీఎం కేసీఆర్ తెలిపారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగకు హిందూ సంస్కృతి, సంప్రదాయంలో విశేష ప్రాశస్త్యం ఉందని అన్నారు. 'దీపాల వెలుగులు మనలో అజ్ఞానాన్ని తొలగించి చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయి. జీవితం పట్ల స్పష్టతతో ఉంటే ప్రతి రోజూ పండుగే అవుతుంది. మనం పయనించే ప్రగతి పథంలో అడగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.' అని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, నిబంధనలు పాటిస్తూ, జాగ్రత్తగా కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాల్చాలని దీపాల పండుగను ఉత్సాహంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపా కటాక్షాలు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖ సంపదలు కలగాలని ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని, దీపాల పండుగతో ఆనందం నిండాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 'దీపావళి అంటనే కాంతి, వెలుగు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయాలకు ప్రతీక. ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలి. అందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలి. ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుకుంటున్నా.' అంటూ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు మంత్రి హరీష్ రావు దీపావళి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినాన్ని వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, చిన్నపిల్లలు కాకరొత్తులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ లక్ష్మీ నారాయణుని అనుగ్రహముతో అందరికి శుభం చేకూరాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని మంత్రి హరీశ్ తెలిపారు.

# పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు

### రేవంత్ కామారెడ్డి పోటీపై కవిత విమర్శలు

### గోసింగి కుల ఆత్మీయ సమ్మేళనంలో కవిత

నిజామాబాద్,నవంబర్11అక్షరం న్యూస్:-

పులిని చూసి నక్కలు వాతలు పెట్టుకున్నట్లే.. రేవంత్ రెడ్డితో పాటు ఈటల రాజేందర్‌కు కూడా వాతలే మిగులుతాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీ చేయడంపై కవిత సెటైర్లు పేల్చారు. రేటెంత రెడ్డి మా సీఎం కేసీఆర్ పైనే పోటీకి నిలుస్తారా? అంటూ ప్రశ్నించారు. వాతలు తప్ప ఫలితం ఏమీ ఉండదని, కర్ణాటకలో చక్కదనం లేదుగానీ అక్కడి సీఎం సిద్ధరామయ్య కామారెడ్డికి వచ్చి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలనను చూసి ఆ రాష్ట్ర ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారని ఆరోపించారు. శనివారం నిజామాబాద్‌లోని కేసీఆర్ కాలనీలోని న్యూ హౌసింట్ బోర్డు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన గోసంగి కుల ఆత్మీయ సమ్మేళనంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో గోసంగి సంఘానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కోసం పనిచేసి గెలుపుకోసం కృషి చేయాలని వారికి కవిత సూచించారు. యాదవరాజుల కాలంలో సైనికులుగా గోసంగిలు పనిచేశారని, ఈ కులానికి ఎంతో చరిత్ర ఉందని కవిత ప్రశంసించారు. మీ సమస్యలను తాను పరిష్కరిస్తానని అన్నారు.

గోసంగి ఉనికిని సంచార జాతులవారు దెబ్బతీస్తున్నారని, ఈ సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని కవిత స్పష్టం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. దేశంలోనే ఆడ బిడ్డలకు బీడీ పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని చెప్పారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్‌తో పాటు ఉచితంగా బస్ పాస్, 104 డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి తెచ్చినట్లు కవిత తెలిపారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలందరికీ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ఆలోచించుకుని ప్రజలు ఓటేయాలని సూచించారు. ఇంతకుముందు ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉంది అనేది గుర్తుంచుకోవాలని కోరారు. మూడు గంటల కరెంట్ చాలదా? అంటూ రైతులను అవమానించిన రేవంత్ రెడ్డికి కొడంగల్, కామారెడ్డిలో ఓటమి తప్పదని కవిత జోస్యం చెప్పారు. కామారెడ్డిలో ఖాళీ కుర్చీలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడారని, తెలంగాణలో పిక్ వేవ్ ఒక్కటే ఉందన్నారు. తప్పుడు సర్వేలతో కాంగ్రెస్ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటుందని, అంతమాత్రాన అధికారంలోకి రారని అన్నారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కవిత ఎద్దేవా చేశారు. గతంలోని కాంగ్రెస్ భయానక పాలనను ప్రజలకు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్‌కు రైతులు మద్దతిచ్చే అవకాశాలు లేవని, అన్ని వర్గాలు బీఆర్ఎస్ వైపే ఉన్నాయని చెప్పుకొచ్చారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా

సిద్దరామయ్య మోసం చేశారని, కేసీఆర్ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తారని కవిత తెలిపారు. బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తాం

- చట్టపరంగా చిక్కులు లేకుండా న్యాయం
- సామాజిక న్యాయానికి బిజెపి కట్టుబడివుంది
- 30 ఏళ్లుగా ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్న వ్యక్తి
- మందకృష్ణ మాదిగను అభినందించిన ప్రధాని మోడీ
- దళిత సిఎం అంటూ మోసం చేసిన కెసిఆర్
- అంబేడ్కర్‌ను ఓడించి అవమానించిన కాంగ్రెస్
- మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ వెల్లడి



హైదరాబాద్,నవంబర్11అక్షరం న్యూస్:-

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా త్వరలో ఓ కమిటీ వేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన చేశారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన మాదిగ విశ్వరూప సభకు హాజరైన ప్రధాని మోదీ..ఈ కీలక ప్రకటన చేశారు. వర్గీకరణ కోసం మందకృష్ణ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందున్నారు. 30ఏళ్లుగా మందకృష్ణ ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్నారన్నారు. ఇంత కాలం మాటలు చెప్పి .. అమలు చేయని రాజకీయ పార్టీల తరపున తాను క్షమాపణ చెబుతున్నాన్నారు. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

మాదిగల వర్గీకరణ కోసం త్వరలో కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. మాదిగలకు అన్యాయం జరిగిందని మేం భావిస్తున్నాం. మాదిగల బిడ్డ బంగారు లక్ష్మణ్ నేతృత్వంలో నేను పనిచేశా. ఓ కార్యకర్తగా బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. తెలంగాణ లో మాదిగలకు జరుగుతున్న అన్యాయం కలిచివేస్తోంది. మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా నేను మీతో కలిసి పనిచేస్తా. 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు. ఎంతో ప్రేమతో ఈ సభకు నన్ను ఆహ్వానించారని మోడీ అన్నారు. స్వాతంత్య్రం వచ్చాక అనేక ప్రభుత్వాలను చూశారు. ఆ ప్రభుత్వాలకు.. మా ప్రభుత్వానికి తేడా గమనించాలి. సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉంది. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ అనేది మా విధానం. మాదిగల పోరాటానికి మా సంపూర్ణ మద్దతు. వన్ లైఫ్, వన్ మిషన్‌లా మందకృష్ణ పోరాటం చేశారు. 30 ఏళ్ల మాదిగల పోరాటానికి నా సంపూర్ణ మద్దతు. పేదరిక నిర్మూలనే మా ప్రథమ ప్రాధాన్యం. న్యాయం చేస్తామని చెప్పి అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి. పార్టీలు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసేందుకు వచ్చా. ఇకపై మీరు ఏదీ అడగాల్సిన అవసరం లేదు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్నామని మోదీ అన్నారు. మాదిగల వర్గీకరణ కోసం త్వరలో కమిటీ వేస్తాం. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తా. ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నాం. మీ పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నాం. మీ హక్కుల సాధనలో మా తరపున సంపూర్ణ మద్దతు ఇస్తాం. వర్గీకరణకు చట్టపరంగా ఇబ్బందులు లేకుండా చేస్తామని మోదీ అన్నారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహాసభ అని, మందకృష్ణ మాదిగ.. తన చిన్న తమ్ముడు అని ప్రధాని మోదీ అన్నారు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు, ఎంతో ప్రేమతో ఈ సభకు తనను ఆహ్వానించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కిషన్‌రెడ్డి, ఈటల, బండి సంజయ్, లక్ష్మణ్, మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. మహాసభ వేదికపై మందకృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మందకృష్ణ మాదిగను ప్రధాని మోదీ భుజం తట్టి ఓదార్చారు.

విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు. పండుగ సమయంలో మనకు కావాల్సిన వారిమధ్యలోకి ఉండటం నాకు సంతోషంగా ఉంది.. అందుకే నేను రెట్టింపు ఉత్సాహంగా ఉన్నాను.. ఇంత పెద్ద సభ ఏర్పాటు చేసిన మందకృష్ణ మాదిగకు నా శుభాకాంక్షలు అన్నారు. మా ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన.. అణగారిన వర్గాలకు అండగా బీజేపీ ఉంటుందన్నారు మోదీ. ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు.

'తెలంగాణ పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయి. అధికారంలో వచ్చాక బీఆర్ఎస్ అందరినీ విస్మరించింది. ఎన్నో బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడింది. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారు. దళితుల సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారు. మాదిగ సామాజికవర్గాన్ని కూడా విస్మరించారు. తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ కాపాడలేకపోయింది. దళిత బంధుతో మాదిగలకు న్యాయం జరగలేదు. 3 ఎకరాల భూమి హామీని బీఆర్ఎస్ నిలబెట్టుకోలేదు. దళితబంధు పథకం వల్ల బిఆర్ఎస్ నేతలకే మేలు జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులు. ఆ రెండు పార్టీలతో దళితులు జాగ్రత్తగా ఉండాలి. కొత్త రాజ్యాంగం పేరుతో కేసీఆర్ అంబేద్కర్‌ని అవమానించారు. కాంగ్రెస్ వారు అంబేద్కర్‌ను ఎన్నికల్లో రెండుసార్లు ఓడించారు. కాంగ్రెస్ పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటం కూడా పెట్టలేదు. అంబేద్కర్‌కు భారతరత్న కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. మేం వచ్చాకే అంబేద్కర్ ఫొటో పెట్టాం.. భారతరత్న ఇచ్చాం. గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీదే. తెలంగాణ అస్తిత్వాన్ని కెసిఆర్ ప్రభుత్వం కాపాడలేకపోయిందని మోదీ విమర్శించారు. ఇరిగేషన్ స్కీంలను ఇరిగేషన్ స్కామ్‌లుగా మార్చారు. ఢిల్లీలో ఆప్‌తో కలిసి బీఆర్ఎస్ అవినీతికి పాల్పడింది. లిక్కర్ స్కామ్‌లో రెండు పార్టీల ప్రమేయం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటేనే అవినీతికి నిదర్శనం. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసే ఉన్నాయి. ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తున్నారు. ఆ రెండు పార్టీల టార్గెట్ బీజేపీనే.' అని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన. బీజేపీ మాత్రమే అణగారిన వర్గాలకు అండగా నిలిచింది. కాశీ విశ్వనాథుడి దీవెనలతోనే నేను ప్రధానిగా మీ ముందు ఉన్నాను. పండుగ సమయంలో మనకు కావాల్సిన వాళ్ల మధ్య ఉంటే.. ఆనందం రెట్టింపు అవుతుందని మోదీ అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించిందన్నారు. పార్లమెంట్ లో కనీసం అంబేద్కర్ ఫోటో కూడా పెట్టనివ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత రత్న కూడా ఇవ్వలేదన్నారు. అలాగే ఇతర దళిత నేతల్ని కూడా కాంగ్రెస్ అవమానించిందని మండిపడ్డారు. దళితుడన రామ్ నాథ్ కోవింద్ ను.. గిరిజన వర్గానికి చెందిన ముర్మునుకూడా రాష్ట్రపతిగా ఓడించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని విమర్శించారు. అవకాశవాద రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సభకు హాజరైన వారికి మోదీ పిలుపునిచ్చారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఆప్ తో కలిసి ఢిల్లీలో బీఆర్ఎస్ లిక్కర్ స్కాం చేసిందన్నారు.సభకు హాజరైన ప్రధాని మోదీ.. ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగను వేదికపైనే ఆలింగనం చేసుకుని.. హత్తుకున్నారు. దీంతో సభలో ఒక్కసారిగా నినాదాలు మిన్నంటాయి. మోదీ ఆలింగనంతో.. ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు కృష్ణమాదిగ. కన్నీటి పర్యంతం అయ్యారు. ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకోలేకపోయారు. దీన్ని చూసిన ప్రధాని మోదీ.. తన సీటు పక్కనే మంద కృష్ణ మాదిగను కూర్చోబెట్టుకున్నారు. కుర్చీని దగ్గరకు తీసుకుని.. అతని భుజంపై చేయి వేశారు.. మంద కృష్ణ మాదిగను ఓదార్చారు. ఐదు నిమిషాలపాటు ఈ దృశ్యం సభలో ఆసక్తి రేపింది. ప్రధాని స్థాయి వ్యక్తి.. తనకు ఇచ్చిన గౌరవం, సభకు హాజరైన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, అభిమానుల కేరింతలతో సభ హోరెత్తింది. పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహాసభ అని, మందకృష్ణ మాదిగ.. తన చిన్న తమ్ముడు అని ప్రధాని మోదీ అన్నారు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు, ఎంతో ప్రేమతో ఈ సభకు తనను ఆహ్వానించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609